RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 19 ఫిబ్రవరి 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:219

# ధరణి దోపిడిపై ఉక్కుపాదం

**తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం**

**అక్రమాలపై కఠిన చర్యలు తప్పవుకోడ్ ఆడిట్‌కు ఆదేశాలు**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్:– తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాంతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో మంత్రిసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ , సిఎం ఆర్ వో మందా మకరంద్, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ డిఐజి సుభాష్, ఎస్‌బి ఎస్పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, హోంశాఖ సలహాదారు పి. శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మత సామరస్యానికి ప్రతీక



**– ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ ఫిబ్రవరి 18 పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను పెంచుతాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీఎం అన్నారు. ముస్లీం సోదరులు రంజాన్ మాసం సంతోషంగా జరుపుకొని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు

## అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ

**సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక**



హైదరాబాద్, ఫిబ్రవరి 18 రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్ మరియు వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించామన్నారు..ipr.telangana.gov.inని వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తు లను ఆన్లైన్ లో తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు మరియు జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైన టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్ విభాగంలో ఈ నెంబర్ 9154170881కు కార్యాలయం పని వేళలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలో సంప్రదించవచ్చునని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో కీలకంగా లైఫ్ సైన్సెస్

**దేశ జీడీపీలో మన వాటాను 10 శాతానికి పెంచేందుకే "తెలంగాణ రైజింగ్ 2047"కు శ్రీకారం**

**బయో ఏషియా 2026 ముగింపు వేడుకలో**

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**




హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధితెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పవర్‌హౌస్‌గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కేవలం రెండేళ్లలోనే (డిసెంబర్ 2023 – జనవరి 2026) రూ. 73,360 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, లక్ష ఉద్యోగాలను సృష్టించామని వివరించారు. బుధవారం హైటెక్స్ లో "బయో ఏషియా 2026" సదస్సులో భాగంగా "తెలంగాణ రైజింగ్ 2047: బిల్డింగ్ ఏ వరల్డ్ క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం" పేరిట నిర్వహించిన ఫైర్ సైడ్ చాట్, ముగింపు వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతోనే ప్రజలు, నిపుణుల భాగస్వామ్యంతో "తెలంగాణ రైజింగ్ 2047"కు శ్రీకారం చుట్టామన్నారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించేలా లైఫ్ సైన్సెస్ రంగం ఎకో సిస్టంను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే.... తెలంగాణ నెక్స్ట్ – జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ(2026– 2030), తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్, 1బయో ఇంక్యూబేటర్, జీనోమ్ వ్యాలీ విస్తరణ, ఫార్మా విలేజెస్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ను మరింత బలోపేతం చేసేందుకుప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల తయారీకి శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, జాతీయ ఫార్మా ఉత్పత్తుల్లో మూడో వంతు, ఎగుమతుల్లో అయిదో వంతు వాటా తెలంగాణదే కావడం మనకు గర్వకారణమన్నారు. ఈ ఏడాది సదస్సులో సనోఫీ (రాజీనినీటతి), ఒపెల్లా (రాజూవశ్రీశ్రీజీ), వ్యాక్సిండో యానిమల్ హెల్త్, ట్రైడెన్స్, ఆర్ఎక్స్ ప్రొపెల్లెంట్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు ముందుకొచ్చాయన్నారు. బ్రిటన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, జపాన్, యూకే తదితర దేశాల నిపుణులతో లైఫ్ సైన్సెస్ రంగంలో రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లు, అనుసరించాల్సిన వ్యూహాలపై నిర్వహించిన ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశాలు తెలంగాణ బ్రాండ్ ను మరింత విశ్వవ్యాప్తం అయ్యేందుకు దోహదం చేస్తాయన్నారు. 'బయో ఎకానమీ' రంగంలో మూడో అతిపెద్ద శక్తిగా ఎదగడానికి భారత్ కు ఉన్న అవకాశాలు, తెలంగాణ పాత్రపై చర్చించి... ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసేందుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌తో కలిసి ప్రత్యేక చర్చా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈసారి ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులతో పాటు దేశ విదేశాల నుంచి మొత్తం 4,394 మంది ప్రతినిధులు హాజరయ్యారన్నారు.

కొత్త పెట్టుబడులు, భాగస్వామ్యాల కోసం 4వేలకు పైగా అత్యున్నత స్థాయి బిజినెస్ టూ బిజినెస్(బీ2బీ) సమావేశాలకు ఈ ఏడాది సదస్సు వేదికగా నిలిచిందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగాన్ని తమ ప్రభుత్వం కేవలం వ్యాపారంగా మాత్రమే చూడటం లేదని, ఒక సామాజిక బాధ్యతగా చూస్తున్నామన్నారు.

అన్ని రకాలుగా పారిశ్రామికాభివృద్ధికి అనుకూలంగా ఉన్న రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

## బుద్ధుడు, అంబేద్కర్ మార్గంలో మా పాలన కొనసాగుతుంది

**బుద్ధుడు, అంబేద్కర్ ల ఆలోచనలే సమస్యలకు పరిష్కారం**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి గౌతమ బుద్ధుడు, బాబాసాహెబ్ అంబేద్కర్ దార్శనిక మార్గంలో మా ప్రజాప్రభుత్వం పరిపాలన కొనసాగుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టంగా పేర్కొన్నారు. బుద్ధుడు, అంబేద్కర్ లు ఆలోచనల విధానమే సకల సమస్యలకు పరిష్కార మార్గమని అయన చెప్పారు. నెక్లెస్ రోడ్ సర్కిల్ వద్దనున్న అబేద్కర్ స్మృతివనం వద్ద విశ్వశాంతిని కాంక్షిస్తూ పాదయాత్ర చేస్తున్న థాయిలాండ్, భారతీయ బౌద్ధ సన్యాసులతో జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా కార్మిక శాఖమంత్రి వివేక్ వెంకట స్వామి, బుద్ధవనం ప్రాజెక్ట్ ఓఎస్డీ మల్లేపల్లి లక్ష్మయ్య, కాకి మాధవరావ్ ఐఏఎస్ (మాజీ ప్రధాన కార్యదర్శి) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. బుద్ధవనం గురించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. అందులో భాగంగా నిధులు కేటాయించడమే కాకుండా ఓఎస్డీ మల్లేపల్లి లక్ష్మయ్యను నియమించి అన్ని కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. నాగార్జున సాగర్ వద్దనున్న బుద్ధవనం చాలా అద్భుతంగా ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం బుద్ధవనం ప్రాజెక్టును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. . అక్కడకు వెళితే మానసిక ప్రశాంతత ఏర్పడుంది. బౌద్ధులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ?బుద్ధవనం ఒక అద్భుతమైన పర్యాటక మరియు ఆధ్యాత్మిక కేంద్రమని ఆయన చెప్పారు. ఇక్కడ వాతావరణం చాలా ప్రశాంతంగా ఉంటుంది. బౌద్ధ భిక్షువులకు, పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలను మేము ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. నెక్లెస్ రోడ్ లోని బాబా సాహెబ్ అంబేద్కర్ సెంటర్ లో మనమంతా సమావేశం కావడం మంచి విషయమని అన్నారు. ఈ కేంద్రంలో బాబా సాహెబ్ అబేద్కర్ జీవిత చరిత్రను, వారి సందేశాలను, వారి చూపించిన మార్గాన్ని రేపటి తరాలకు తరానికి తెలియజేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ గారు మన దేశానికి అందించిన రాజ్యాంగం, సామాజిక న్యాయం పట్ల వారికి ఉన్న నిబద్ధతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. థాయిలాండ్ నుంచి 70 మంది, మరో 30 మంది భారతీయ బౌద్ధ భిక్షువులు ఫిబ్రవరి 2న కర్నాటకలోని కలబురిగి నుంచి పాదయాత్రను మొదలు పెట్టారు. మార్చి 1 నాటికి నాగార్జున సాగర్ లోని బుద్ధవనం వరకూ వారి పాదయాత్ర కొనసాగునుంది.

# ప్రజాబలం

# విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

19 ఫిబ్రవరి 2026 గురువారం

## యెల్లో మెటల్ ధరల పతనానికి రష్యా మాస్టర్ స్ట్రోక్..

రష్యా తీసుకున్న ఒక కీలక నిర్ణయం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలపై పెను ప్రభావం పడే అవకాశం ఉందన్న వార్తలు ఇప్పుడు మదుపర్లలో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. బంగారం ధరలు సామాన్యులకు షాకిస్తున్నాయి. గతేడాది కాలంగా గోల్డ్ ధరలు అంతకంతకూ పెరుగుతూ రికార్డులు క్రియేట్ చేస్తుంది. అటు వెండి సైతం బంగారంతో మించి పైపైకి దూసుకెళ్తుంది. అయితే నిన్నటి వరకు ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన పసిడి ధరలు ఇప్పుడు దిగివచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. గత కొంతకాలంగా భారత్‌లో ఒక సావరిన్ (ఎనిమిది గ్రాముల) బంగారం ధర రూ.1,15,000 మార్కును దాటి.. సామాన్యులకు ఎనిమిదవ వింతలా మారుతుందేమోనన్న ఆందోళన కలిగించింది. అయితే తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న అనూహ్య పరిణామాలు బంగారం ధరల పతనానికి నాంది పలికాయి. జనవరి 29 నుండి బంగారం ధరల్లో స్థిరమైన తగ్గుదల కనిపిస్తోంది. త్వరలోనే ఇది రూ.1 లక్ష కంటే కిందికి పడిపోయే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు భారత మార్కెట్‌లో బంగారం ధరలు అనూహ్యంగా రూ. 1 లక్ష దిగువకు పడిపోయే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి. రష్యా తన బంగారు నిల్వలను భారీగా విక్రయించాలని లేదా మార్కెట్‌లోకి వదలాలని తీసుకున్న నిర్ణయం వల్ల సరఫరా పెరిగి ధరలు తగ్గవచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం రికార్డు స్థాయి ధరలతో ఉన్న పసిడి, ఈ పరిణామంతో సామాన్యులకు కొంత ఊరటనిచ్చే దిశగా సాగుతోంది. కామెక్స్ గోల్డ్ ధరలు త్వరలో ఔన్సుకి 3,000 డాలర్ల మార్కును తాకే అవకాశం ఉందని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రష్యా కదలికల వల్ల డాలర్ ఇండెక్స్‌లో వచ్చే మార్పులు , భౌగోళిక రాజకీయ పరిస్థితులు పసిడి ధరను ప్రభావితం చేయనున్నాయి. సరఫరా, డిమాండ్ మధ్య ఉన్న సమతుల్యత దెబ్బతినడం వల్ల ధరల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు చోటుచేసుకునే అవకాశం ఉంది. భారతదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద బంగారం వినియోగదారు కావడంతో, అంతర్జాతీయ మార్కెట్ మార్పులు నేరుగా ఇక్కడి ధరలపై ప్రభావం చూపుతాయి. రష్యా నుండి వచ్చే సమాచారం నిజమైతే, దేశీయంగా 10 గ్రాముల బంగారం ధర గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. అయితే, ఇదే సమయంలో రూపాయి విలువ పతనం వంటి ఇతర అంశాలు కూడా ధరలను నియంత్రించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బంగారం ధరలు తగ్గవచ్చనే అంచనాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఒకవైపు ధరల పతనం ఆకర్షణీయంగా కనిపించినా, రష్యా వంటి పెద్ద ఆర్థిక శక్తుల నిర్ణయాలు మార్కెట్‌ను త్వరగా మార్చగలవు. అందుకే దీర్ఘకాలిక పెట్టుబడుల విషయంలో వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం ఉత్తమమని వారు అభిప్రాయపడుతున్నారు. బంగారం ధరలు అకస్మాత్తుగా తగ్గడానికి ప్రధాన కారణం రష్యా తీసుకున్న ఒక వ్యూహాత్మక నిర్ణయం. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. అంతర్జాతీయ వాణిజ్యంలో రష్యా తిరిగి అమెరికా డాలర్‌ను ఉపయోగించాలని నిర్ణయించుకుంది. గతంలో డాలర్‌ను బలహీనపరిచేందుకు రష్యా, చైనా వంటి దేశాలు భారీగా బంగారాన్ని నిల్వ చేశాయి. అయితే ఇప్పుడు రష్యా తిరిగి డాలర్ వైపు మొగ్గు చూపడంతో గ్లోబల్ మార్కెట్‌లో డాలర్ విలువ అనూహ్యంగా పెరుగుతోంది. సాధారణంగా డాలర్ విలువ పెరిగినప్పుడు, అంతర్జాతీయ ఇన్వెస్టర్లు సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం నుండి తప్పుకుని డాలర్ వైపు మళ్లుతారు. దీనివల్ల బంగారంపై డిమాండ్ తగ్గి ధరలు పడిపోతాయి.ట్రంప్ విధించిన ఆర్థిక ఆంక్షలను ధిక్కరించేందుకు ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు ఒక కూటమిగా ఏర్పడి డాలర్‌ను కాదని బంగారాన్ని నిల్వ చేశాయి. కానీ రష్యా ఇప్పుడు తన వైఖరిని మార్చుకుని తిరిగి డాలర్ ఆధారిత ట్రేడింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ప్రపంచ వాణిజ్య ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేసింది. ఇది ప్రపంచవ్యాప్తంగా బంగారం నిల్వలను మార్కెట్లోకి తెచ్చేలా ప్రేరేపిస్తోంది.ప్రస్తుతం హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,15,000 వద్ద ట్రేడ్ అవుతోంది. కానీ నిపుణుల అంచనా ప్రకారం.. యుద్ధ వాతావరణం, రాజకీయ అస్థిరత తగ్గడం వల్ల బంగారంపై ఒత్తిడి తగ్గింది. అంతర్జాతీయంగా డాలర్ పుంజుకోవడం వల్ల భారత్‌లో పసిడి ధర లక్ష రూపాయల లోపుకు చేరుకోవడం ఖాయమని తెలుస్తోంది.బంగారం ధరలు తగ్గుతున్నప్పటికీ, కొనుగోలుదారులు ఒకేసారి భారీగా పెట్టుబడి పెట్టకుండా ధరలు పూర్తిగా స్థిరపడే వరకు వేచి చూడటం మంచిదని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ఏది ఏమైనా, పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తున్న వేళ ధరలు తగ్గుతుండటం భారతీయ కుటుంబాలకు పెద్ద ఊరటనిచ్చే విషయమే. రష్యా నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి ఆర్థిక మార్పులకు దారితీస్తుందో రానున్న రోజుల్లో చూడాలి.గతేడాది బంగారం ధరలు ఏకంగా 70% మేర పెరిగి రికార్డు స్థాయి రూ. 1.80 లక్షలను తాకాయి. అయితే, అంతర్జాతీయంగా ఔన్సు బంగారం ధర ప్రస్తుతం ఉన్న 5,000 డాలర్ల నుండి 3,000 డాలర్లకు పడిపోతే, దేశీయ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ. 90,000 నుంచి రూ. 1,00,000 మధ్య స్థిరపడొచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టండి
### దేశంలో నే మోడల్ గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
### సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల పరిశీలన నిరంతరం జరగాలి
### లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం జరుగుతుంది
### సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి
### ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బడ్జెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ ప్రక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అద్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. తమ ప్రభుత్వం బీసీ లకు బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది.. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ ఌ కాస్మొటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు అద్దెలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచేదని ప్రజా పాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్ ప అద్దెలు చెల్లిస్తుంది. ఈసారి బడ్జెట్ లో బీసీ లలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి వారి ఆర్థిక వృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని కోరడం జరిగిందనీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహా లక్ష్మీ ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా జరుగుతుంది. ప్రభుత్వం మహా లక్ష్మీ నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. మహా లక్ష్మీ కి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో బస్సులు సంఖ్య కూడా గణనీయంగా పెంచడం జరుగుతుంది. త్వరలోనే ఆర్టీసీ లో ప్రయాణించే మహిళలకు మహా లక్ష్మీ కార్డులను ప్రతి ఇంటింటా పండగల అందించడం జరుగుతుందనీ పోను ప్రభాకర్ తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ కు వచ్చి ఆర్థికంగా, ఇతరత్రా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశంలో, రాష్ట్రంలో అత్యుత్తమ ఉపాధ్యాయులను గుర్తించి హైదరాబాద్ నుంచి ఆన్లైన్లో పాఠాలు బోధిస్తారని ఇది దేశంలోనే ఒక మోడల్ గా మారబోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్, కాచిగూడ కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న విలువైన స్థలాల్లో భారీ బవంతులు నిర్మించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు భవనాలు నిర్మించే ఆలోచనలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ప్రతి మూడు నెలలకు మిస్ చార్జీలు, అద్దెలు క్లియర్ చేయడం అభినందనీయమని అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. సంక్షేమ వసతి గృహాలు, హాస్టల్లో మోడల్ కిచెన్లు ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని ఈ ప్రక్రియను దశలవారీగా ప్రారంభించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఊజీఎ, ఖీఖీఖీ, హైదరాబాద్- విజయవాడ, ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు, రావిర్యాల నుంచి శ్రీశైలం వరకు రహదారుల నిర్మాణం పనులు విదశలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి హడ్కో నుంచి రుణం తీసుకునేందుకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రీ బడ్జెట్ సమావేశంలో సంతకం చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో, ప్రధానంగా హైదరాబాద్ కేంద్రంలో సంవత్సరం పొడుగునా కల్చరల్ యాక్టివిటీ కొనసాగేలా సినిమాటోగ్రఫీ శాఖలో ప్రణాళిక రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సంక్షేమ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, రవాణా,రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, సివిల్ సప్లై శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సంక్షేమ శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం.
## రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ (ఒ1) కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ + 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2ఎష్ట్ర్న ఇల్లు పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్ధిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2ఎష్ట్ర్న లబ్ధిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ పౌర సేవలు ఇక ఒకే వేదికపై

## పౌర సమస్యల పరిష్కారానికిజీహెచ్ఎంసీ 'మైక్యూర్' యాప్ ప్రారంభం
## అన్ని పౌర ఫిర్యాదులకు ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫారం
## సానిటేషన్ నుంచి టౌన్‌ప్లానింగ్ వరకు సేవలు అందుబాటులో
## రియల్‌టైమ్ ట్రాకింగ్‌తో ఫిర్యాదులకు వేగవంతమైన పరిష్కారం
## పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన పాలనకు కొత్త అడుగు




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, 18 ఫిబ్రవరి , 2026: సాంకేతికత దన్నుగా నగర పాలనను మరింత బలోపేతం చేస్తూ, పౌర కేంద్రిత సేవలకు ప్రాధాన్యం ఇస్తూ జీహెచ్ఎంసీ 'మైక్యూర్' (ఓఎఅజఖీఇ) యాప్‌ను ప్రారంభించింది. ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ తన ఎక్స్ ఖాతా ద్వారా తెలిపింది. అప్లికేషన్ ప్రత్యేకతలను వెల్లడించింది.నగరంలోని పౌర సేవలను సులభతరం చేసి, ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయడమే ఈ యాప్ లక్ష్యమని అధికారులు తెలిపారు.ఇప్పటివరకు అమల్లో ఉన్న 'మైజీహెచ్ఎంసీ' యాప్‌కు బదులుగా రూపొందించిన 'మైక్యూర్' యాప్ ద్వారా అన్ని పౌర ఫిర్యాదు సేవలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకొచ్చారు. వినియోగదారులకు అనుకూలంగా రూపొందించిన ఇంటర్‌ఫేస్, ఫిర్యాదులపై తక్షణ స్థితిగతుల సమాచారం, పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం వంటి సదుపాయాలతో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను నెలకొల్పడమే లక్ష్యమని వెల్లడించారు.సానిటేషన్, వీధి దీపాలు, రహదారులు, కాల్వలు, టౌన్‌ప్లానింగ్ తదితర అంశాలపై పౌరులు నేరుగా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చు. వాటి పరిష్కార స్థితిని యాప్ ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకునే వీలుంటుంది.ఫీల్డ్ స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమన్వయం సాధించేలా బ్యాక్ఎండ్ వ్యవస్థను అనుసంధానించామని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. కేంద్రీకృత డ్యాష్‌బోర్డ్ ద్వారా పర్యవేక్షణ సులభమవడంతో పాటు పనితీరు అంచనా వేయడంలో కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.పౌర సేవలన్నింటినీ ఒకే డిజిటల్ వేదికపై సమీకరించే 'వన్ స్టాప్ సొల్యూషన్'గా ఈ యాప్ పనిచేస్తుందని, కార్యాలయాలకు ప్రత్యక్షంగా వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అధికారులు వివరించారు.నగర ప్రజలు 'మైక్యూర్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, తమ సమస్యలను నమోదు చేసి వేగవంతమైన, పారదర్శక పరిష్కారానికి సహకరించాలని జీహెచ్ఎంసీ కోరింది.ఈ యాప్ ఆండ్రాయిడ్ (గూగుల్ ప్లే స్టోర్), ఆపిల్ ఐఓఎస్ (యాప్ స్టోర్) వేదికలపై అందుబాటులో ఉంది.

# వేములవాడలో జరుగుతున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో ఫైర్ క్యాంప్ లో విప్ ఆది.







**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాత్రి వాలీబాల్ క్రీడాకారుల సందడితో మురిసిపోయింది. కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనిమిదవ రాష్ట్రస్థాయి యూత్ వాలీబాల్ పోటీలు వేములవాడ జూనియర్ కళాశాల మైదానంలో అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజు రాత్రి ఏర్పాటు చేసిన క్యాంప్ ఫైర్ కార్యక్రమంలో తెలంగాణ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు తమ క్రీడా స్ఫూర్తిని చాటుతూ నృత్యాలతో హోరెత్తించారు. వాలీబాల్ క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా వారితో కలిసి నృత్యాలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పగలు మైదానంలో నువ్వా బినేనా అన్నట్లు తలపడిన క్రీడాకారులు, రాత్రివేళ సంగీతానికి అనుగుణంగా నృత్యాలు చేస్తూ సంతోషంగా కనిపించారు. స్థానిక ఎమ్మెల్యే రాకతో క్రీడాకారులలో మరింత ఉత్సాహం నెలకొనగా, కళాశాల మైదానం ఒక్కసారిగా పండుగ వాతావరణం తలపించింది. ఈ కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాభిమానులు, వేములవాడ పట్టణ ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్రాసిటీ బాధితులకు ఇళ్ల పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి ...
## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నేరాలపై మంత్రి అడ్లూరి.. సమీక్ష


హైదరాబాద్, ఫిబ్రవరి 18:ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ఇల్లు పంపిణీ కార్యక్రమం మల్కాజ్గిరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగింది...ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక నేరాలపై సమావేశం మల్కాజ్గిరి కమిషనర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధితులకు మంత్రి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం బాధితులకు దళిత, బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరిగినప్పుడు, న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా వ్యవహరిస్తూ వారికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం బాసటగా నిలుస్తుందని మంత్రి శ్రీ లక్ష్మణ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ బాధితులకు తగు న్యాయం చేసేలా చొరవ తీసుకోవాలని మంత్రి కోరారు.అనుకోకుండా దురదృష్టవశాత్తు కొన్ని సంఘటనలు జరిగినప్పుడు, బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని అన్నారు. కేవలం డబుల్ బెడ్ రూమ్ః లతో కాకుండా సంక్షేమ శాఖ ద్వారా బాధితులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రుణాలతో పాటు ఇతర సహాయం, సబ్సిడీ పరంగా అందించేందుకు, జీవనోపాధి కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారు. ఇకనుండి బాధితులకు ఎలాంటి ఆలస్యం జరగకుండా టైం బౌండ్ ప్రోగ్రాం రూపొందించుకొని వారికి న్యాయం చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పక్కదారి పట్టకుండా బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అవమానం నష్టం జరిగిన బాధితులకు పిసిఆర్ పిఓఏ ఆక్ట్ చట్టం ప్రకారం న్యాయం చేయాలన్నారు.ఎస్సీ ఎస్టీ కమిషన్ఏ సభ్యులు బాధితుల పక్షాన నిరంతరం వారికి సహాయ, సహకారాలు అందిస్తున్నారని మంత్రి కొనియాడారు. ఎస్సీ ఎస్టీలపై ఎలాంటి దాడులు గాని ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడితే, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.అడ్వాన్స్ టెక్నాలజీని ఉపయోగించి వాస్తవంగా నష్టపోయిన వారికి వీలైనంత త్వరగా న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి అడ్లూరి ఆదేశించారు. దళిత, గిరిజన వర్గాలు చదువు వల్ల గొప్పగా రాణించగలుగుతారని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లను నిర్మాణం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో బృహతర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని మంత్రి అన్నారు మంచి భవిష్యత్తు ఇవ్వటం మూలానే ఈ వర్గాలు ఉన్నత స్థాయికి చేరుకుంటారని మంత్రి తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసి, బడ్జెట్లో నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ పిల్లలు గొప్పగా చదువుకుని రాణించగలరన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తీకరించారు. చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఎస్సీ ఎస్టీలకు ఎలాంటి నష్టం ఇబ్బంది కలిగిన తాను ఎల్లప్పుడూ అండగా మంత్రి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా 194 మంది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు 30 లక్షల విలువగల ఇళ్లను మంత్రి చేతుల మీదుగా బాధపెట్లకు అందజేయడం జరిగిందిఎస్సి ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాంస్కృతిక సారధి గుమ్మడి వెన్నెల, కమిషనర్ ఆఫ్ పోలీస్ మల్కాజ్గిరి అవినాష్ మహంతి ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ చౌదరి, ఉప్పల్ జోన్ డిప్యూటీ కమిషనర్ సురేష్ కుమార్, మల్కాజ్గిరి జోన్ డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీధర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, ఎన్జీవో బిట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పురపాలక ఎన్నికల్లో బీసీలు మొత్తంగా 61%కు పైగా గెలుపు
## బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్ హర్షం



హైదరాబాద్, పిబ్రవరి 18 : రాష్ట్రంలో జరిగిన పురపాలక ఎన్నికల్లో బీసీలు మొత్తంగా 61%కు పైగా గెలవటం పట్ల బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్ మరియు సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు హర్షం వ్యక్తం చేశారు. ఈ మధ్య జరిగిన పంచాయితీ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో కూడా బీసీ అభ్యర్థులు 52.75% గెలిచిన విషయం విదితమే.మున్సిపల్ ఎన్నికల్లో, మున్సిపల్ వార్డులలో బీసీలకు 28.22%, మున్సిపల్ కార్పొరేషన్‌లలో మొత్తం వార్డులలో 35.25% బీసీలకు కేటాయించినా జనరల్ స్థానాలలో కూడా బీసీలు గెలిచి, మొత్తం మీద 61% గెలవటం బీసీ వర్గాల ప్రజలలో పెరిగిన చైతన్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు.రాబోయే జెడ్‌పిటిసి, ఎంపిటిసి, జిహెచ్ఎంసి, కార్పొరేషన్ల ఎన్నికల్లో కూడా బీసీలు అత్యధికంగా గెలుస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్రంలో జరిగిన సమగ్ర సర్వేలో బీసీల సంఖ్య 56.33% అని తేలగా, రాష్ట్ర ప్రభుత్వం 42% బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసినా అది ఇంకా కేంద్ర ప్రభుత్వంలో పెడ్డింగ్‌లో ఉండటం, కొందరు కోర్టు కెళ్లి ఈ రిజర్వేషన్ అమలు కాకుండా చేయడం సముచితం కాదు.గత పంచాయతీ ఎన్నికల్లో, ఇప్పుడు జరిగిన పురపాలక ఎన్నికల్లో బీసీలు గెలిచిన స్థానాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్లకు అమలు చేయడానికి అనుమతినివ్వాలని, 9వ షెడ్యూల్‌లో పెట్టాలని, అదేవిధంగా కోర్టుల్లో కేసులు వేసిన వారు కూడా వారి కేసులను ఉపసంహరించి చట్టబద్ధంగా బీసీల రిజర్వేషన్లు సాకారమయ్యే మార్గం సుగమం చేయాలని బీసీ కమిషన్ కోరుకుంటుంది.

# పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా, ప్రభావంతంగా జరిగేలా చూడాలి : అధికారులకు కమిషనర్ ఆదేశం
## రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో చార్మినార్ జోన్‌లో పారిశుధ్యకార్యక్రమాల క్షేత్ర పరిశీలన



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, ఫిబ్రవరి 18, 2026:గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా, ప్రభావవంతంగా జరిగేలా జోనల్ , డిప్యూటీ కమిషనర్ లు పర్యవేక్షణ చేయాలని కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశించారు.బుధవారం చార్మినార్ జోన్‌లోజీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ పారిశుధ్య కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అదనపు కమిషనర్ (సానిటేషన్) రవి కిరణ్ , చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి లతో కలిసి మక్కా మజీద్, మదీనా, చార్మినార్ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోతనిఖీ చేశారు.పారిశుధ్య సిబ్బంది మోహరింపు, రూట్ మ్యాప్ , మానిటరింగ్ వ్యవస్థ, ప్రార్థన స్థలాల వద్ద పరిశుభ్రత చర్యలు,రోడ్ల క్లీనింగ్ , వాణిజ్య, మార్కెట్ ప్రాంతాల్లో చెత్త సేకరణ, ప్రధాన కూడళ్లు,పాదచారుల మార్గాల పరిశుభ్రత వంటి అంశాలను కమిషనర్ సమీక్షించారు. డ్రైన్ల శుభ్రత, చెత్త పేరుకుపోకుండా తీసుకుంటున్న చర్యలు, సర్కిల్,జోనల్ స్థాయిలో పర్యవేక్షణ విధానాలపై అధికారులతో కమిషనర్ ఆర్ వి క్షేత్ర స్థాయిలో చర్చించారు.రంజాన్ మాసం ప్రారంభం కానున్న దృష్ట్యా పారిశుధ్య కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా అమలయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు.రంజాన్ మాసం సందర్భంగా జనసంచారం పెరిగే అవకాశమున్నందున రహదారులు, కూడళ్లు, ప్రార్థనా స్థలాలు,సమావేశ ప్రదేశాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అదనపు సిబ్బంది మోహరింపు, కట్టుదిట్టమైన పర్యవేక్షణ, రియల్‌టైమ్ మానిటరింగ్ ద్వారా ప్రమాణాలకు అనుగుణంగా పారిశుద్ధ కార్యక్రమాలను చేపట్టాలని అధికారులకు సూచించారు.నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పౌరులు, వ్యాపారులు పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ విజ్ఞప్తి చేశారు.క్షేత్ర పర్యటనలో కమిషనర్ వెంట చార్మినార్ డిప్యూటీ కమిషనర్ సరిత, అధికారులు , తదితరులు ఉన్నారు.

# క్యాతనపల్లిలో ఉద్రిక్తత.. బాల్క సుమన్ అరెస్ట్



**ప్రజాబలం ప్రతినిధి**మంచిర్యాల ఫిబ్రవరి 18మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఉద్రిక్తత నెలకొంది. ఇక్కడ ఛైర్మన్ ఎన్నిక విషయంలో ఉత్కంఠ కొనసాగుతోంది. బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఇంటి చుట్టు పోలీసులు మోహరించారు. అనంతరం ఆయన్ను అరెస్ట్ చేశారు. దీంతో భారీగా అక్కడికి చేరుకున్న కార్యకర్తలు అరెస్టును అడ్డుకొనే ప్రయత్నం చేశారు. మరోవైపు క్యాతనపల్లిలో ఉద్రిక్తతల నడుమ బంద్ కొనసాగుతోంది. క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్ ఎన్నికను మంగళవారం ఎంపి వివేక్ వెంకటస్వామి అడ్డుకున్నారని.. తమపై కాంగ్రెస్ కౌన్సిలర్లు దౌర్జన్యం చేసి అసభ్యకరంగా ప్రవర్తించారని.. బిఆర్ఎస్, సిపిఐ మహిళ కౌన్సిలర్లు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో బుధవారం పట్టణ బంద్‌కు బిఆర్ఎస్, సిపిఐ పిలుపునిచ్చింది.

# కొడాలి, వల్లభనేని విషయంలో కిం కర్తవ్యం

విజయవాడ, ఫిబ్రవరి 18,రాజకీయాల్లో కొన్ని నియోజకవర్గాలది ప్రత్యేక స్థానం. ముఖ్యంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలోని గుడివాడ, గన్నవరం నియోజకవర్గాలు ఎప్పుడు హాట్ గానే ఉంటాయి. దీనికి కారణం అక్కడ వరుసగా కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ గెలుస్తూ రావడమే. ఇద్దరూ టిడిపి నుంచి తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన వారే. అయితే ఉన్నఫలంగా వారిద్దరూ టిడిపి నాయకత్వంతో పాటు చంద్రబాబు తీవ్రంగా వ్యతిరేకించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఇద్దరూ ఫైర్ బ్రాండ్లే. చంద్రబాబుతో పాటు లోకేష్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ రాష్ట్రంలోనే గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో ఒకరు జైలుకు వెళ్లి అనారోగ్యానికి గురయ్యారు. మరొకరు వెళ్లకుండానే ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొన్నారు. అయితే ఆ ఇద్దరూ యాక్టివ్ కాకపోవడంతో ఏం చేయాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పాలు పోవడం లేదు.కొడాలి నాని 2004 నుంచి 2019 వరకు వరుసగా నాలుగు సార్లు గుడివాడ నుంచి గెలిచారు. రెండుసార్లు టిడిపి నుంచి ప్రాతినిధ్యం వహించారు. మరో రెండు సార్లు వైసీపీ తరఫున గెలిచారు. జగన్మోహన్ రెడ్డి ఆయనకు మంత్రిగా అవకాశం ఇచ్చారు. అయితే వ్యక్తిగత దూకుడుతో వివాదాస్పద ముద్ర తెచ్చుకున్నారు కొడాలి నాని. 2024 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత నియోజకవర్గానికి దూరమయ్యారు. అలా అనారోగ్యం బారిన పడ్డారు. అయితే ఇంతవరకు గుడివాడ నియోజకవర్గంలో యాక్టివ్ కాలేదు. అలాగని ప్రత్యామ్నాయ నేతను జగన్మోహన్ రెడ్డి నియమించలేదు. కొడాలి నాని విషయంలో వేరే ఆలోచన చేస్తే చెడ్డ పేరు రావడం ఖాయం. అందుకే కొడాలి నాని కోసం జగన్ సైతం ఎదురుచూస్తున్నట్లు అర్థమవుతోంది.మరోవైపు అనూహ్యంగా ఎమ్మెల్యేగా గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. 2009 ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2014లో మాత్రం గన్నవరం నుంచి పోటీ చేసి గెలిచారు అసెంబ్లీకి. ఐదేళ్లపాటు చంద్రబాబు నాయకత్వం పట్ల విధేయత గా ఉండేవారు. 2019లో రెండోసారి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. అది మొదలు చంద్రబాబుతో పాటు లోకేష్ ను టార్గెట్ చేసుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసుల్లో చిక్కుకున్నారు. చాలా రోజులపాటు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఈ క్రమంలో ఆయన అనారోగ్యానికి గురయ్యారు. ఇప్పటికీ వంశి నియోజకవర్గంలో యాక్టివ్ కాలేదు. అలాగని ప్రత్యామ్నాయ నేతకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించలేదు జగన్మోహన్ రెడ్డి.అయితే ఈ రెండు చోట్ల టిడిపి కూటమి పట్టు బిగిస్తోంది. రెండు చోట్ల టిడిపికి బలమైన ఎమ్మెల్యేలు ఉన్నారు. దూకుడు ప్రదర్శిస్తున్నారు. వీరి పనితీరు బాగున్నట్లు కూడా నివేదికలు వస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో మరోసారి వీరిద్దరే పోటీ చేయనున్నారు. అందుకే ఈ రెండు నియోజకవర్గాల విషయంలో జగన్మోహన్ రెడ్డి మల్ల గుల్లాలు పడుతున్నారు. వారిని తప్పిస్తే చెడ్డ పేరు వస్తుంది. అలాగని వారు యాక్టివ్ కావడం లేదు. ఈ విషయంలో ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి పాలు పోవడం లేదని వైసీపీలో ప్రచారం నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# 26న మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు

ఏలూరు, ఫిబ్రవరి 18, ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు, ఏలూరు నగరపాలక సంస్థల్లో ఖాళీగా ఉన్న మేయర్, డిప్యూటీ మేయర్ పదవుల భర్తీకి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 26వ తేదీన ఈ కీలక స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ మేరకు ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా పారదర్శకతను పాటించాలని, సంబంధిత పాలకవర్గ సభ్యులకు, ఎక్స్ అఫీషియో సభ్యులకు ఈ నెల 20వ తేదీలోగా సమాచారం అందజేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియకు సంబంధించి నెల్లూరు, ఏలూరు జిల్లాల కలెక్టర్లకు, ఆయా నగరపాలక సంస్థల కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలను పంపిందినిర్ణీత షెడ్యూల్ ప్రకారం, ఈ నెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒకవేళ అనివార్య కారణాల వల్ల లేదా ఏవైనా ఇతర ఇబ్బందుల వల్ల ఆ రోజు సమావేశం నిర్వహించలేని పరిస్థితి తలెత్తితే, మరుసటి రోజు అంటే 27వ తేదీన తప్పనిసరిగా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ల అమలును సుసాధ్యం చేసేలా, బీసీల జనాభాపై లోతైన అధ్యయనం చేయడానికి ఒక డెడికేటెడ్ కమిషన్‌ను ప్రభుత్వం నియమించనుంది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు నేడు లేదా రేపు వెలువడే అవకాశం ఉంది.

ఈ మేరకు ఏకసభ్య కమిషన్‌ను నియమించే ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆమోదముద్ర వేశారు.రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను ఈ డెడికేటెడ్ కమిషన్‌గా నియమించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రిజర్వేషన్ల ఖరారుకు అవసరమైన అధ్యయనాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం ఈ కమిషన్‌కు 30 నుంచి 45 రోజుల గడువును ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా బీసీల వెనుకబాటుతనాన్ని ఈ కమిషన్ క్షుణ్ణంగా పరిశీలించనుంది. ఈ అధ్యయనం కోసం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ గ్రామ మరియు స్వర్ణ వార్డు సచివాలయాల సిబ్బంది నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) డేటాను కమిషన్ ప్రామాణికంగా తీసుకోనుంది. ఈ సర్వే ద్వారా సేకరించిన గణాంకాలను విశ్లేషించి, రిజర్వేషన్ల అమలుపై కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది

# రాజోలులో రగులుతున్న జ్వాల

కాకినాడ ఫిబ్రవరి 18, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజోలు అనగానే ఓ ప్రత్యేకత ఉంటుంది. జనసేన పార్టీ నుంచి వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యే గెలిచిన నియోజకవర్గం అది. అదికూడా జనసేన పార్టీకి మొట్టమొదటి ఎమ్మెల్యేను గెలిపించి శుభారంభం ఇచ్చిన నియోజకవర్గం. ఈ నియోజకవర్గం అందుకే అంత ప్రత్యేకం. ఇదే విషయాన్ని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా చాలా సందర్భాల్లో ప్రస్తావించారు.

రాజోలు ఒక చిరుదివ్వె లాంటిదని కూడా ఆయన ఎంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే ఈ నియోజకవర్గంలో మాత్రం జనసేన ఎమ్మెల్యే పనితీరుపై ఆ పార్టీలోనే అసంతృప్తి జ్వాలలు రేగుతోన్నాయా అన్న ప్రశ్నకు అవుననే సమాధానం ఆపార్టీ నాయకుల నుంచే వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఇదే నియోజకవర్గంలో టీడీపీ తన ఉనికిని కాపాడుకునేందుకు కూడా భారీ స్థాయిలో ప్రయత్నిస్తోంది. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు కుమార్తె గొల్లపల్లి అమూల్యను టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమించింది. దీంతో రాజోలులో టీడీపీలో కొత్త జోష్ నెలకొంది. కూటమి ప్రభుత్వంలో ఏ కార్యక్రమానికైనా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు సమాచారం ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటుంది. అయితే రాజోలు నియోజకవర్గంలో మాత్రం టీడీపీ ఇంచార్జ్‌గా ఉన్న అమూల్యకు చాలా ప్రభుత్వ కార్యక్రమాలకు అసలు సమాచారం ఇవ్వడం లేదన్నది ఆమె తన అనుచరుల వద్ద వాపోతున్నారట. ఇదే విషయాన్ని పార్టీ అధిష్టానానికి కూడా తెలిపినట్లు తెలుస్తోంది. నియోకవర్గాల్లో పలు నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ కూడా కనీస సమాచారం ఇవ్వకుండా తనకు నచ్చిన వారినే నియమించుకుంటున్నారని, వారి పార్టీ వరకు పరవాలేదు కానీ టీడీపీ నుంచి నియమించిన వారి విషయంలో కూడా తన వ్యతిరేకులకు కట్టబెట్టి తనకు వ్యతిరేక వర్గాన్ని పెంచి పోషిస్తున్నారని అమూల్య వాదనగా తెలుస్తోంది. ఉదాహరణకు ఇటీవలే ఇచ్చిన అంతర్వేది ఆలయ కమిటీ ఛైర్మన్ విషయంలోనూ ఇదే జరిగిందన్నది అమూల్య వర్గీయుల వాదనగా వినిపిస్తోంది. అంతర్వేది లక్ష్మి నరసింహస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ పదవిని టీడీపీ నేతకే ఇచ్చామని ఎమ్మెల్యే దేవవరప్రసాదరావు చెబుతున్నా ఈ సమాచారం తనకు చెప్పలేదని, తాను ప్రతిపాదించిన పేరు వేరే నాయకుడిది కాగా వారికి అనుకూలమైన వారికే పదవి కట్టబెట్టారన్నది అమూల్య మాటగా చెబుతున్నారు ఆమె అనుచరులు. ఇదే కాకుండా నియోజకవర్గంలో నియమించిన పలు నామినేటెడ్ పోస్టుల్లో టీడీపీకి ఇవ్వాల్సిన పదవుల్లో కూడా తన జోక్యం లేకుండా చేస్తున్నారని, నియోజకవర్గంలో అసలు ఒక ఇంచార్జ్ ఉన్నారన్న విషయాన్ని కూడా ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని అమూల్య బాధపడుతున్నట్టు తెలుస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో జనసేన పార్టీ ప్రాతినిధ్యం వహిస్తోన్న నియోజకవర్గాల్లో టీడీపీ అధిష్టానం కూడా జోక్యం చేసుకుంటున్న సందర్భాలు చాలా తక్కువనే చెబుతున్నారు విశ్లేషకులు. ఇదే విషయం రాజోలు నియోజకవర్గంలో కూడా వర్తిస్తుందంటున్నారు. అందులోనూ జనసేన అధినేతకు రాజోలు నియోజకవర్గం అంటే మరింత ప్రత్యేకం కాగా ఇక్కడ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తోన్న దేవ వరప్రసాదరావు మాజీ ఐఏఎస్ అధికారి కావడం, ఆయనకు అధినేతతో అత్యంత సాన్నిహిత్యం ఉండడం ఆయన మాటే వేదం అవుతుందంటున్నారు. ఈ పరిస్థితుల్లో అంతర్గతంగా జనసేన, టీడీపీ నేతల మధ్య అసంతృప్తి పరిస్థితులున్నా కూడా అవేమీ ఇరు పార్టీ నాయకత్వాలు పట్టించుకునే పరిస్థితి ఉండదని, లైట్ తీసుకుంటున్నాయంటున్నారు.ఇదిలా ఉంటే జనసేన పార్టీలోనే ఎమ్మెల్యేపై అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. నియోజకవర్గంలో ఇప్పటికే రెండు వర్గాలుగా అంతర్గత యుద్ధాలే జరుగుతున్నాయి.. అవి ఎంతలా అంటే సోషల్ మీడియా వేదికగా కూడా ఒకరిపై మరొకరు దుమ్మెత్తిపోసుకునేంత స్థాయిలో అంతర్గత విభేధాలు భగ్గుమంటుండగా కొందరైతే బాహాటంగా ఎమ్మెల్యే పనితీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. దీనికి తోడు ఇటీవల కాలంలో వైసీపీకకు చెందిన కొందరు జనసేన పార్టీలో దూరి ఎమ్మెల్యే అనుచరులుగా చక్రం తిప్పడం ముందు నుంచి పార్టీ జెండా మోసిన నాయకులు, కార్యకర్తలకు అసలు మింగుడు పడని అంశంగా మారింది. దీంతో ఎమ్మెల్యే తీరుపై కూడా కొందరు అధిష్టానానికి ఇప్పటికే ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది.

జనసేన పార్టీలో అంతర్గత పోరు విషయం ఇలా ఉంటే ఇక టీడీపీలో కూడా రెండు వర్గాలుగా మాటల యుద్ధం సాగుతోంది. ఇంచార్జ్ అమూల్యపై బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు ఆ పార్టీలోనే కొందరు నేతలు. అమూల్య ఒంటెద్దు పోకడలతో కొందరిని మాత్రమే వెంటేసుకుని వెళ్తున్నారని ఆరోపిస్తున్నారు. మొత్తం మీద రాజోలు నియోజకవర్గంలో అటు జనసేన, ఇటు టీడీపీలో అంతర్గత కోల్డ్ వార్ అయితే జరుగుతోందంటున్నారు.

# రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ రాజ్యసభ సభ్యుల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయింది. తెలంగాణలోని రెండు స్థానాలతో పాటు పది రాష్ట్రాల్లో మొత్తం 37 స్థానాలకు, మార్చి 16వ తేదీన ఎన్నికలు జరుగనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నోటిఫికేషన్ ఈ నెల 26వ తేదీన విడుదల కానుంది.

# ఏపీలో మరో 9 ఎయిర్ పోర్టులు

అమరావతి, ఫిబ్రవరి 18, ఏపీ ప్రజలకు శుభవార్త. రాష్ట్రంలో మరిన్ని జిల్లాలకు విమాన కనెక్టివిటీ భవిష్యత్తులో ఏర్పడనుంది. దీని వల్ల రాష్ట్రంలోని ఏ మూలకైనా సులువుగా చేసుకోవచ్చు. అలాగే సరుకు రావాణా కూడా వేగంగా జరుగుతుంది. ఈ మేరకు తొమ్మిది ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.ఏపీలోని కూటమి సర్కార్ ప్రజా రవాణా, సరకు రవాణాను రాష్ట్రంలో మెరుగుపర్చేందుకు ప్రయత్నిస్తోంది. ప్రయాణాన్ని వేగవంతం చేయడం, సరుకు రవాణాలో వేగం పెంచేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా రాష్ట్రంలో కొత్త ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి శ్రీకారం చుడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరు ఎయిర్‌పోర్ట్‌లు ఉండగా.. ఈ ఏడాదిలో మరో ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తుంది. దీంతో మొత్తం ఏడు ఎయిర్‌పోర్ట్‌లు ఉండనున్నాయి. అయితే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విమాన కనెక్టివిటీని తెచ్చేందుకు మరో 9 ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్ర సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ మేరకు ప్లాన్లు రూపొందిస్తోంది. ఇందుకోసం రూ.6,417 కోట్లతో ప్రతిపాదనలను సిద్ధం చేసింది.ఏపీలో మరో 9 కొత్త ఎయిర్‌పోర్ట్‌లకు ప్రణాళికలు రూపొందించారు. వీటి కోసం రూ.6,417 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. కేంద్ర ప్రభుత్వంతో భాగస్వామ్యమై వీటిని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ప్రస్తుతం విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కర్నూలు, కడపలో విమానాశ్రయాలు అందుబాటులో ఉండగా.. మరికొద్ది నెలల్లో భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో వీటిని నిర్మించేందుకు ప్లాన్ రూపొందించింది. ఇవి అందుబాటులోకి వస్తే రాష్ట్రంలోని ఎక్కడినుంచి ఎక్కడికైనా వెంటనే చేసుకోవచ్చు. దీని వల్ల సరుకు రవాణా పెరిగే స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

ఎక్కడెక్కడంటే..?

-నెల్లూరు జిల్లా దగదర్తి దగ్గర ఎయిర్‌పోర్ట్ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.916 కోట్లు అవసరమవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే భూసేకరణ పనులు కూడా మొదలయ్యాయి. త్వరలోనే టెండర్లను పిలిచి పనులు ప్రారంభించనున్నారు.

-చిత్తూరు జల్లా కుప్పంలో ఎయిర్‌పోర్ట్ కోసం 444 ఎకరాల భూమిని సేకరించనున్నాయి. ఈ విమనాశ్రయం నిర్మాణానికి రూ.1,142 కోట్లు అవసరమవుతాయని-రాజధాని అమరావతి, శ్రీకాకుళంలో ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి ప్లాన్ వేశారు. అమరావతి ఎయిర్‌పోర్ట్‌కు రూ.వెయ్యి కోట్లు, శ్రీకాకుళంలో విమానాశ్రయ నిర్మాణానికి రూ.650 కోట్ల వ్యయం అవ్వనుంది.

-కాకినాడ జిల్లా తుని-అన్నవరం మధ్య, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం, పల్నాడు జిల్లాలోని నాగార్జున సాగర్, ప్రకాశం జిల్లా ఒంగోలు, అనంతపురం జిల్లాల్లో ఎయిర్‌పోర్టుల నిర్మాణం కోసం డీపీఆర్ రెడీ చేస్తున్నారు.

కొత్త పరిశ్రమలు వచ్చే అవకాశం

ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి వస్తే స్థానికంగా కొత్త పరిశ్రమలు ఏర్పాటు అవుతాయి. దీంతో వల్ల చెన్నై, బెంగళూరుకు ఇక్కడ నుంచి వేగంగా సరుకు రవాణా జరుగుతుంది. దీని వల్ల లాజిస్టిక్స్ బిజినెస్ పెరుగుతోంది. కొత్త ఉద్యోగులు కూడా దీని ద్వారా ఏర్పడతాయి. స్థానిక యువతకు దీని వల్ల లాభం జరుగుతుందని ప్రభుత్వం చెబుతోంది.

# బెజవాడ కార్పొరేషన్ పై ఆశకిరణ్ గురి

విజయవాడ, ఫిబ్రవరి 18,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వంగవీటి కుటుంబానికి కాస్త ప్రత్యేక స్థానం ఉంటుంది. దివంగత వంగవీటి రంగా రాజకీయ వారసత్వం పై ఎప్పుడు ఏదో ఒక చర్చ మనం చూస్తూనే ఉంటాం. వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధా రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ఆయన పెద్దగా యాక్టివ్ గా లేరు.. అనే ఆవేదన రంగ అభిమానుల్లో కనపడుతూ ఉంటుంది. ఇక ఇప్పుడు రంగా కుటుంబం నుంచి ఆయన కుమార్తె ఆశ కిరణ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఏ పార్టీలో చేరకపోయినప్పటికీ, ప్రజల్లో ఉంటానంటూ ఆమె చేసిన ప్రకటనలపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరిగింది. ఆమెకు తెలుగుదేశం( పార్టీ లేదా జనసేన పార్టీలు ఆహ్వానం పలుకుతున్నాయని వార్తలు కూడా వచ్చాయి.అయితే ఇప్పుడు మరో వార్త బెజవాడ రాజకీయాల్లో సంచలనంగా మారింది. వంగవీటి ఆశ కిరణ్, విజయవాడ మేయర్ అయ్యే అవకాశాలు ఉండొచ్చు ప్రచారం మొదలైంది. గత కార్పొరేషన్ ఎన్నికల్లో మహిళను అప్పటి వైసిపి ప్రభుత్వం మేయర్ గా ఎంపిక చేసింది. ఇప్పుడు అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, కూటమి కూడా మహిళా నాయకురాలిని మేయర్ గా ఎంపిక చేసే అవకాశం ఉండవచ్చు. త్వరలోనే ఆమె జనసేన లేదా టిడిపిలో జాయిన్ అయ్యే అవకాశం ఉండవచ్చని.. ఈ ఏడాది చివర్లో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమె కార్పొరేటర్ గా నిలబడే అవకాశాలు ఉండవచ్చును అంటూ హడావుడి మొదలైందికాపు సామాజిక వర్గ ఓటు బ్యాంకు చీలకుండా, కూటమి ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది. జనసేన రూపంలో మెజారిటీ కాపు సామాజిక వర్గం కూటమి వైపు ఉండగా.. వంగవీటి కుటుంబం ద్వారా కొంత కాపు సామాజిక వర్గాన్ని తమ వైపుకు తిప్పుకోవాలని వైయస్ జగన్ భావిస్తున్నారు. అందుకే ఇప్పుడు వంగవీటి ఆశా కిరణ్ ద్వారా.. కాపు సామాజిక వర్గంలో చీలిక తీసుకురాకుండా ఉండే దిశగా అడుగులు పడుతున్నాయి. త్వరలోనే వంగవీటి రాధకు ఎమ్మెల్సీ లేదా రాజ్యసభ ఇచ్చే అవకాశం కూడా ఉంది. ఇక ఇదే సమయంలో వంగవీటి రంగా కుమార్తెకు కూడా విజయవాడ మేయర్ పదవిని ఖరారు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండకపోవచ్చు. దీనిపై ఇప్పటికే కూటమి పెద్దలు నిర్ణయం తీసుకున్నట్లుగా కూడా సమాచారం.

# నెయ్యి టెండర్లలలో కొత్త పద్ధతికి శ్రీకారం

తిరుమల, ఫిబ్రవరి 18, తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించే ఆవు నెయ్యి కొనుగోలు ప్రక్రియలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. లడ్డూ నాణ్యత, స్వచ్ఛత విషయంలో భక్తుల నమ్మకాన్ని నిలబెట్టేలా, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చింది. చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలోని నూతన టీటీడీ బోర్డు ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకుంది.గతంలో, అంటే 2024కు ముందు, శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై భక్తుల నుంచి కొన్ని విమర్శలు, అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో స్పందించిన టీటీడీ, నెయ్యి కొనుగోలు విధానాన్ని సమూలంగా మార్చాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పలు కఠిన నిబంధనలను ప్రవేశపెట్టింది. నెయ్యి నాణ్యత రవాణా సమయంలో దెబ్బతినకుండా ఉండేందుకు, సేకరణ భౌగోళిక పరిధిని గతంలో ఉన్న 1500 కిలోమీటర్ల నుంచి 800 కిలోమీటర్లకు తగ్గించారు. నెయ్యిని సరఫరా చేసే ట్యాంకర్లకు తప్పనిసరిగా జీపీఎస్ లాక్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి, రవాణాను నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు.నాణ్యత పరీక్షల విషయంలోనూ రాజీపడకుండా కఠిన ప్రమాణాలను నిర్దేశించారు. డైరీల తయారీ సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఓఖీఒ స్కోర్ బోర్డ్ విధానాన్ని, ఈఖూఖీ 2.1.8 నిబంధనలతో పాటు మిల్క్ ఫ్యాట్ ప్యూరిటీ పరీక్షలు (ఎూూ 17678:2019), సెన్సరీ పారామీటర్స్ (ఎూ అనీటవ: 7770:1975) వంటివి తప్పనిసరి చేశారు.

ఈ సంస్కరణల్లో భాగంగా, 2024-25 సంవత్సరానికి గాను గుత్తాధిపత్యానికి తావివ్వకుండా మొత్తం 65 లక్షల కిలోల నెయ్యి సేకరణకు 7 విడతలుగా టెండర్లను నిర్వహించారు.

ఈ పారదర్శక ప్రక్రియలో 7 ప్రముఖ డైరీ సంస్థలు పాల్గొనగా, వాటికి దక్కిన టెండర్ల వివరాలు ఇలా ఉన్నాయి:

1. నందిని (ఐఓఈ) - 4 టెండర్లు దక్కించుకుంది
2. మదర్ డైరీ - 2 టెండర్లు దక్కించుకుంది
3. ఇందాపూర్ డైరీ - 2 టెండర్లు దక్కించుకుంది
4. సంగం డైరీ - 1 టెండర్ దక్కించుకుంది
5. ప్రీమియర్ అగ్రి డైరీ - టెండర్ దక్కించుకోలేదు
6. కొల్హాపూర్ డైరీ (గోకుల్) - టెండర్ దక్కించుకోలేదు
7. గోవింద్ మిల్క్ - టెండర్ దక్కించుకోలేదుఈ మార్పుల ద్వారా భక్తులకు అత్యంత స్వచ్ఛమైన, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందించడమే తమ ప్రథమ కర్తవ్యమని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా ఓ అధికారిక పత్రికా ప్రకటనను విడుదల చేశారు.

# వేగంగా కాశీబుగ్గ ఫ్లైఓవర్ పనులు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 18 శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులలో వేగం పెరిగింది. కాశీబుగ్గ ఫైవంతెన పనులను ఏప్రిల్ నెలకల్లా పూర్తిచేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. మంగళవారం రోజున ఫ్లైఓవర్ నిర్మాణ పనులను రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. అనంతరం పలాస ఆర్వోబీ పనులు, కేంద్రీయ విద్యాలయం పనుల పురోగతిని రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. ఈ వివరాలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.ఏపీలో కొత్త ఫ్లైఓవర్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. కాశీబుగ్గ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. కాశీబుగ్గ ఫ్లైఓవర్ ఏప్రిల్ నాటికి పూర్తవుతాయని వెల్లడించారు. పలాస రైల్వే ఫైవంతెన, కేంద్రీయ విద్యాలయం పనులు జరుగుతున్న తీరును రామ్మోహన్ నాయుడు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి రామ్మోహన్ నాయుడు.. కాశీబుగ్గ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ఏళ్లతరబడి సాగుతూ వచ్చాయన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కేంద్రీయ విద్యాలయంలోనూ వచ్చే ఏడాది నుంచి తాత్కాలికంగా తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.పలాస ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన పలాస ఆర్వోబీ ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకోవడం ఆనందంగా ఉందని.. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దీనికి అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులను కూడా తిరిగి ప్రారంభించామని.. భారతీయ రైల్వే, జిల్లా యంత్రాంగం సమన్వయంతో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని రామ్మోహన్ నాయుడు వివరించారు. ప్రజలకు త్వరగా అందుబాటులోకి రావడానికి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పలసా ఆర్వోబీ నిర్మాణం పూర్తి అయితే పలాస పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రయాణికులకు సౌకర్యవంతమైన రాకపోకలకు వీలు కలుగుతుందని వివరించారు. పలాసలో ఏర్పాటు చేయనున్న కేంద్రియ విద్యాలయం ద్వారా సాయుధ దళాల సిబ్బంది, కేంద్ర సంస్థల ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్యా అవకాశాలు లభిస్తాయని వివరించారు.మరోవైపు కాశీబుగ్గ లెవల్ క్రాసింగ్ గేటు వద్ద ట్రాఫిక్ సమస్యలు ఎప్పటి నుంచో వేధిస్తున్నాయి. ప్రతి పది అరగంటకూ గేట్లు పడుతూ ఉండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దీంతో ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించారు. 2009లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అయితే వివిధ కారణాలతో నిర్మాణ పనులకు అంతరాయం కలుగుతూ వచ్చింది. భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం వంటి అంశాల కారణంగా నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. ఈ పరిస్థితులలో టీడీపీ కూటమి సర్కారు ప్రత్యేక దృష్టి సారించడంతో నిర్మాణ పనులలో వేగం పెరిగింది. తాజాగా ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు

## మైలార్ దేవ్ పల్లి లో రెచ్చిపోయిన గంజాయి గ్యాంగ్.
## శాస్త్రి పురం లో అర్ధరాత్రి గంజాయి గ్యాంగ్ అరాచకం.

రంగారెడ్డి మైలార్ దేవ్ పల్లి శాస్త్రిపురంలో మంగళవారం ఆర్ధరాత్రి గంజాయి మూక హల్ చల్ చేసింది. విచక్షణారహితంగా ఐదు మంది పై దాడి చేసింది. అడ్డువచ్చిన వారిపై పిడు గుద్దుల వర్షం కురిపించింది. తరువాత అక్కడ పార్కింగ్ చేసిన వాహనాలను ధ్వంసం చేసింది. క్షతగాత్రులను హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా వుంది. ఘటనతో స్థానికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురి అయ్యారు. పోలీసులకు సమాచారం అందించారు. స్పాట్ కు పోలీసులు చేరుకునే లోపు గంజాయి బ్యాచ్ పరారయింది. పారిపోతున్న గంజాయి బ్యాచ్ ను స్థానికులు స్?థానికువెంబడించారు. ఒకరిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

# సివిల్ సర్వెంట్స్...
# ఖద్దరు చొక్కా బాగ్యం లేదా

హైదరాబాద్, ఫిబ్రవరి 18, సివిల్ సర్వీసెస్.. దేశంలోనే అత్యున్నత స్థాయి బాధ్యత. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా వీరు వ్యవస్థను శాసిస్తారు, ఫైళ్ల మీద సంతకాలతో వేలమంది జీవితాలను మారుస్తారు. కానీ, అదే అధికారులు ఖాకీ లేదా తెల్ల చొక్కా వదిలేసి ఖద్దరు చొక్కా కట్టుకోగానే సీన్ రివర్స్ అవుతోంది. తాజాగా మాజీ ఐపీఎస్ అధికారి వీవీ లక్ష్మీనారాయణ ప్రత్యక్ష రాజకీయాలకు స్వస్తి పలికి, ప్రైవేటు సంస్థలో చేరడం తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. అటు జయప్రకాశ్ నారాయణ నుంచి ఇటు లక్ష్మీనారాయణ వరకు.. వీరి ప్రయాణాలు ఒకే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. సిస్టమ్‌ను బయట ఉండి మార్చడం వేరు, సిస్టమ్‌లో భాగంగా మారి రాజకీయ రొంపిలో నెగ్గుకురావడం వేరు అని రుజువు చేస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక వెలుగు వెలిగిన ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ. 'లోక్ సత్తా' అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా పాలనా సంస్కరణల కోసం పోరాడి, ఆ తర్వాత దానిని రాజకీయ పార్టీగా మార్చారు. జేపీ రాజకీయాల్లో 'నైతికత' గురించి మాట్లాడారు. కానీ భారతీయ ఓటరు నాడి కేవలం సిద్ధాంతాల మీద మాత్రమే పనిచేయదు. కుల, మత సమీకరణలు, ధన ప్రభావం ఉన్న రాజకీయ క్షేత్రంలో జేపీ మేధోమథనం సామాన్య ఓటరుకు చేరువ కాలేకపోయింది. కూకట్‌పల్లి నుంచి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ, అసెంబ్లీలో ఆయన ఒంటరి అయ్యారు. చివరకు రాజకీయాల్లో తన గళం వినిపించే అవకాశం లేదని గ్రహించి, ప్రస్తుతం ఆయన కేవలం సామాజిక విశ్లేషకుడిగానే మిగిలిపోయారు. సీబీఐ మాజీ జేడీగా లక్ష్మీనారాయణ పేరు చెబితే అవినీతిపరుల వెన్నులో వణుకు పుట్టేది. ఆ క్రేజ్‌తోనే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. 2019 ఎన్నికల్లో విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, గణనీయమైన ఓట్లు సాధించారు. కానీ అక్కడితోనే ఆయన గ్రాఫ్ ఆగిపోయింది. ముందుగా జనసేనలో చేరడం, ఆ తర్వాత రాజీనామా చేయడం, మళ్ళీ సొంతంగా జై భారత్ నేషనల్ పార్టీ పెట్టడం.. లాంటివన్నీ ప్రజల్లో అయోమయాన్ని సృష్టించాయి. పోలీసు అధికారిగా కఠినంగా ఉండటం అలవాటైన లక్ష్మీనారాయణకు, రాజకీయాల్లో ఉండే అనునిత్యం రాజీపడే తత్వం సెట్ కాలేదు. రాజకీయాల్లో మార్పు తీసుకురావడం కంటే, ప్రైవేటు రంగంలో సేవ చేయడం ఉత్తమమని భావించి ఆయన 'ఈవీ ట్రాన్స్' సంస్థలో బాధ్యతలు చేపట్టారు. ఇది ఆయన రాజకీయ ప్రస్థానానికి దాదాపు ముగింపు పలికినట్టే అని విశ్లేషకులు భావిస్తున్నారు. రాజకీయాల్లోకి వచ్చే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల వైఫల్యానికి ఎన్నో కారణాలున్నాయి. అధికారులుగా ఉన్నప్పుడు వారి మాట శాసనం. అందరూ వారి కింద పని చేస్తారు. కానీ రాజకీయాల్లో 'ప్రజల వద్దకు వెళ్లి అడుక్కోవాలి'. ఈ మనస్తత్వ మార్పు అందరికీ సాధ్యం కాదు. సివిల్ సర్వెంట్లు ప్రతిదీ చట్టబద్ధంగా, సిద్ధాంతపరంగా ఉండాలని కోరుకుంటారు. కానీ రాజకీయం అనేది 'గెలుపే లక్ష్యం'గా సాగే చదరంగం. ఇక్కడ ఎథిక్స్ కంటే స్ట్రాటజీలకే ప్రాధాన్యత ఎక్కువ. రాజకీయ పార్టీ నడపాలంటే క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఉండాలి. అధికారులు కేవలం మీడియాలో కనిపించి ఓట్లు రాబట్టలేరు. జేపీ, జేడీ ఇద్దరూ ఈ విషయంలోనే వెనుకబడ్డారు. సివిల్ సర్వెంట్లు రాజకీయాల్లోకి రావడం ప్రజాస్వామ్యానికి మంచిదే అయినా, క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహించకపోతే పరాజయం తప్పదని ఈ ఇద్దరి ఉదాహరణలు నిరూపిస్తున్నాయి. జేపీ మేధస్సు, జేడీ నిజాయితీ రాజకీయ వ్యవస్థకు అవసరమే, కానీ ఆ వ్యవస్థలో ఇమడలేక వారు వెనక్కి వెళ్లడం దురదృష్టకరం. వ్యవస్థను మార్చాలనే తపనతో వచ్చి, చివరకు వ్యవస్థ గాలికి కొట్టుకుపోవడం లేదా పక్కకు తప్పుకోవడం ఒక చేదు నిజం.

# రెండుగా పాకిస్తాన్

లాహోరం, ఫిబ్రవరి 18,చ (న్యూస్ పల్స్) మన పొరుగు దేశం పాకిస్తాన్ మళ్లీ రెండు ముక్కలు కాబోతోందా అంటే అవుననే అంటున్నారు పరిశీలకులు. దశాబ్దాలుగా పాకిస్తాన్ నుంచి విభజన పోరాటం చేస్తున్న బలూచిస్తాన్.. పాకిస్తాన్ నుంచి విడిపోవడం దాదాపు ఖాయం అయినట్లు తెలుస్తోంది. ఇటీవల పాకిస్తాన్ మంత్రి చట్టసభలో మనము.. వాళ్లు అని చెప్పడం 1971 బంగ్లాదేశ్ విడిపోయినప్పుడు వాడిన పదాలను గుర్తు చేస్తోంది. ఈ పరిణామాలు బలూచ్ స్వాతంత్ర్య ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి.బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) 1 నిమిషం 10 సెకన్ల వీడియోలో పాకిస్తాన్ సైనికులు జీమిల్, షమ్షుబ్రేజ్‌లను చూపించింది. వీరిని 7 రోజుల్లో విడుదల చేయకపోతే చంపేస్తామని హెచ్చరించారు. 5 వేల అత్యాధునిక డ్రోన్లతో ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌పై దాడులు చేస్తున్నారు. ఇప్పటివరకు 1,184 మంది పాక్ సైనికులు మరణించారు.బలూచిస్తాన్ సీఎం అక్తర్ మెంగల్ 15 రోజుల క్రితం రాజీనామా చేసి, 'ఇక పాకిస్తాన్‌లో ఉండదు' అని ప్రకటించారు. 1947లో ఖాన్ ఆఫ్ కలాట్‌తో ఒప్పందం ఉల్లంఘించి, 1950లో బలూచిస్తాన్‌ను బలవంతంగా కలిపారు. 1958లో నవాబ్ నవరోజ్ ఖాన్ తిరుగుబాటు చేసి అరెస్టు చేయబడ్డాడు. 2006లో నవాబ్ అక్బర్ బుగ్తి హత్యకు దారి తీసింది. ఇలా పాకిస్తాన్ బలూచిస్తాన్‌ను మోసం చేసింది. దీంతో బలూచ్ ప్రజలు పాకిస్తాన్‌ను విశ్వసించడం లేదు.

2002లో చైనా?పాక్ ఆర్థిక మార్గం (సీపీఈసీ) ప్రకటించడం బలూచ్‌లలో కోపాన్ని మేల్కొలిపింది. ఇప్పుడు బీఎల్ఏ ఆపరేషన్ హెరాఫ్ 2.0లో భారత సరిహద్దు యాంటీ?డ్రోన్ టెక్నాలజీతో దాడి చేస్తోంది. భవిష్యత్‌లో పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది.బలూచ్ నాయకులు 'పాకిస్తాన్ ఆక్రమణ' అని పిలుస్తున్నారు. మెంగల్ 'ప్రభుత్వ అధికారం ఏ ఇంచ్ లేకుండా పోయింది' అన్నారు. ఈ ఘటనలు 1971 బంగ్లాదేశ్ సారాంశాన్ని పునరావృతం చేస్తూ, పాక్‌కు కీలక సవాలుగా మారాయి.

# అపహాస్యం చేసిన పార్టీలు..
# అనైతిక పొత్తులు

హైదరాబాద్, ఫిబ్రవరి 18, రాజకీయాలు అంటేనే కంపు, మురికి కూపం అన్నట్లుగా పరిస్థితులు మారిపోయాయి. ఒకప్పుడు పార్టీలకు సిద్ధాంతాలు ఉండేవి. నేలు, కార్యకర్తలు విలువలకు కట్టుబడి పనిచేసేవారు. కానీ ప్రస్తుత ధనస్వామ్యంలో అధికారమే పరమావధిగా మారింది. పార్టీలు నిరుద్యోగుల ఆశ్రయ కేంద్రాలుగా మారాయి. దీంతో పదవులు దక్కించుకోవడానికి ఇష్టానుసారం పార్టీలు మారుతున్నారు. ఇక పార్టీలు కూడా సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చి.. పొత్తులు పెట్టుకుంటున్నాయి. తాజాగా తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల వ్యవహారం చూస్తే.. ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది. అధికారం కోసం బీఆర్ఎస్?బీజేపీ, కాంగ్రెస్?ఎంఐఎం, బీజేపీ?కాంగ్రెస్, బీఆర్ఎస్?కాంగ్రెస్?ఎంఐఎం, బీఆర్ఎస్?సీపీఐ, కాంగ్రెస్ ? సీపీఐ ఇలా ఇష్టానుసారంగా పొత్తులు పెట్టుకున్నాయి. ప్రజల తీర్పును అపహాస్యం చేశాయి.ఎన్నికల తర్వాత అనేక మున్సిపాలిటీల్లో ప్రత్యర్థి పార్టీలు కలిసి మేయర్, చైర్మన్ పదవుల కోసం పొత్తుల రాజకీయాలకు తెరతీశాయి. కాంగ్రెస్?బీఆర్ఎస్, బీఆర్ఎస్?బీజేపీ కలయికలు, కొన్ని చోట్ల మూడు పార్టీల కూటమి కూడా కనిపించాయి. ఇలాంటి దగ్గరి ఒప్పందాలు పార్టీ కార్యకర్తల్లో కూడా విభేదాలు సృష్టించాయి.ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది. ఈమేరకు తెలంగాణ పట్టణ ఓటర్లు ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ ఇచ్చారు. కానీ, మ్యాజిక్ ఫిగర్ రాలేదన్న భావనతో అక్రమ పొత్తులకు తెరతీశాయి. పీఠం దక్కించుకోవడమే లక్ష్యంగా ప్రజల తీర్పును అగౌరవపరుస్తూ అధికారం చేజిక్కించుకుంటున్నాయి.అక్రమంగా పొత్తులు పెట్టుకున్నాక ఇక ఎన్నికలు ఎందుకు.. ప్రజాస్వామ్యానికి విలువ ఎక్కడ ఉంటుంది. ప్రత్యక్ష స్థానిక సంస్థల అధిపతులకు ప్రత్యక్ష ఎన్నికలే ఉండాలి. సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లాపరిషత్ అధ్యక్షుల వరకు ప్రత్యక్ష ఎన్నికలే జరగాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి విలువ ఉంటుంది. లేదంటే పరిస్థితి ఇంతకన్నా దారుణంగా మారుతుంది. భవిష్యత్ అంధకారం అవుతుంది. దీనిని ఎలా సరిదిద్దాలి అనేది ఆలోచించుకోవాలి. సరిదిద్దే మార్గాలు అన్వేషించాలి. ప్రజాస్వామ్యాన్ని తిరిగి గాడిన పెట్టే బాధ్యత ఓటర్లపైనే ఉంది. 75 ఏళ్ల చరిత్రలే అసాధ్యం అనుకున్నవి సుసాధ్యం అయ్యాయి. చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుంది.పాలనా సంస్కరణలు తీసుకురావాలని చాలా మంది ప్రజాస్వామికవాదులు కోరుకుంటున్నారు. ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి పదవికి కూడా ప్రత్యక్ష ఎన్నికలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. అవి ఇప్పట్లో జరగకపోవచ్చు. కానీ స్థానిక సంస్థలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు. అందుకే స్థానిక సంస్థల్లో ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలి. పార్టీ సిద్ధాంతాలు లేవన్న విషయం తాజా మున్సిపల్ ఎన్నికల పొత్తుల ద్వారా అర్థమైంది..కరెక్ట్ ఎన్నికలు జరిగితే ఈ ధనస్వామ్య సిస్టం మారుతుంది. ఎక్స్ అఫీషియోలకు ఓటు ఎందుకు. స్థానిక సంస్థల్లో రోల్ ఉండడం తప్పు కాదు. కానీ ఓటు ఎందుకు అన్నది సమాధానం లేని ప్రశ్న. నేరుగా ఎన్నికలు నిర్వహించేలా రాజ్యాంగ సవరణ చేయాలి.మొత్తంగా మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిసి ప్రజా తీర్పును అపహాస్యం చేశాయి. అధికారం కోసం అడ్డదారులు తొక్కాయి. స్థానిక సంస్థల్లో బలంగా ఉంటే భవిష్యత్‌లో మళ్లీ గెలుస్తామన్న నమ్మకంతో పార్టీలు ఓటరు తీర్పును తుంగలో తొక్కేశారు.

# చిన్నారి అత్యాచారం కేసు నిందితుడు ఆత్మహత్య



మదనపల్లి సంచలనం సృష్టించిన మదనపల్లి బాలిక అత్యాచారం కేసులో నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడు. కురబాలకోట (మం) కనసానివారిపల్లి చెరువులో కులవర్దన్ మృత దేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ముదివేడు పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

# రెండో వారంలో ఐదు రాష్ట్రాల
# ఎన్నికలు నోటిఫికేషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18, (న్యూస్ పల్స్) ఈ ఏడాదిలో జరగబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ఈసీ కసరత్తు ప్రారంభించింది. బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం, పుదుచ్చేరీల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రక్షాళన చేపట్టింది. ఈ ప్రక్రియ తుది అంకానికి చేరుకుంది. ఎస్ఐఆర్‌పై ఓ పక్క విపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. దీంతో ఎన్నికల తేదీలను మార్చి రెండో వారంలో ప్రకటించి, చివరి వారంలో నోటిఫికేషన్ విడుదల చేస్తుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈసీ అధికారులు.. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.పశ్చిమ బెంగాల్, తమిళనాడు సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. వచ్చే ఏప్రిల్‌లో బెంగాల్, తమిళనాడు శాసనసభకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. వీటితో పాటు కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీలకు పోలింగ్ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు మార్చి రెండో వారంలో షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలిపాయి. ఇక, ఈ రాష్ట్రాల్లో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించేందుకు ఇప్పటికే ఈసీ అధికారులు పర్యటనలు ప్రారంభించారు. ప్రస్తుతం ఈసీ బృందం అసోంలో పర్యటిస్తుంది.తమిళనాడు, కేరళ, పశ్చిమ్ బెంగాల్ అసెంబ్లీలకు మే నెలలోనూ.. పుదుచ్చేరి శాసనసభకు జూన్ 15తో గడువు ముగియనుంది.

ఇక, ఎన్నికల జరగనున్న రాష్ట్రాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చివర దశకు చేరుకుంది. ఫిబ్రవరి 10 అసోం, ఫిబ్రవరి 14న పుదుచ్చేరిలో ఓటర్ల జాబితా ప్రచురించిన సంగతి తెలిసిందే. తమిళనాడులో మంగళవారం తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 21న కేరళ, 28న పశ్చిమ బెంగాల్లో తుది జాబితాలు విడుదలవుతాయి. కానీ, ఎస్ఐఆర్‌పై తమిళనాడు, బెంగాల్‌లో రగడ కొనసాగుతోంది.తమిళనాడులో డిసెంబరు 19న విడుదల చేసిన ముసాయిదాలో 97 లక్షల మంది పేర్లను తొలగించారు.

బెంగాల్‌లోనూ 58 లక్షల మంది పేర్లు డిలీట్ చేశారు. ఇప్పటికే దీనిపై తమిళనాడు, బెంగాల్ ముఖ్యమంత్రులు ఎంకే స్టాలిన్, మమతా బెనర్జీలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై దీదీ యుద్ధం ప్రకటించారు. సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలు చేసి, స్వయంగా మమతా బెనర్జీ వాదనలు వినిపించడం గమనార్హం.

బెంగాల్‌లో వరుసగా మూడుసార్లు అధికారం చేపట్టిన మమతా బెనర్జీ.. నాలుగోసారి హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధమయ్యారు. అటు, బీజేపీ సైతం అధికారం కోసం విశ్వప్రయత్నాలు చేస్తోంది. గత ఎన్నికల్లో తామే అధికారంలోకి వస్తామని భారీ అంచనాలు పెట్టుకుంది. ఎగ్జిట్ పోల్స్‌లో ఆ పార్టీకే అనుకూలమని వచ్చినా.. ఫలితాలు మాత్రం కమలానికి షాకిచ్చాయి. 2011, 2016కు మించి భారీ మెజార్టీతో మమతా బెనర్జీ గెలిచారు. ఈసారి ఏ అవకాశం వదులుకోరాదని కమలనాథులు గట్టిగానే కృష్టిచేస్తున్నారు.

# శ్రీలక్ష్మీ..కథ ఇంకా ఉంది

విజయవాడ, ఫిబ్రవరి 18, సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో ఉండాల్సిన ఆమె చేజేతులా తన కెరీర్ ను నాశనం చేసుకున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అక్రమస్తులు , గాలి జనార్దన్ రెడ్డికి సంబంధించిన ఓబులాపురం మైనింగ్ కేసుల్లో చిక్కుకున్నారు. తాజాగా సుప్రీంకోర్టులో ఆమెకు భారీ షాక్ తగిలింది. ఆ రెండు కేసుల నుంచి తన పేరును తొలగించాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టి వేసింది. ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో ఈ పిటిషన్లు దాఖలు చేయగా తిరస్కరణకు గురయ్యాయి. ఇప్పుడు సుప్రీంకోర్టులో సైతం అదే పరిస్థితి ఎదురు కావడంతో.. ఆమెకు జైలు శిక్ష తప్పదు అని ప్రచారం నడుస్తోంది.ఓబులాపురం మైనింగ్ తో పాటు జగన్ అక్రమాస్తుల కేసుల్లో చిక్కుకున్నారు శ్రీలక్ష్మి. అయితే కేవలం ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే అప్పట్లో తాను విధులు నిర్వహించానని.. ఇందులో ఎటువంటి వ్యక్తి గత ప్రయోజనం లేదని ఆమె పేర్కొన్నారు. అయితే సిబిఐ తరపు న్యాయవాదులు గట్టి వాదనలు వినిపించారు. అప్పట్లో ఓబులాపురం మైనింగ్ లీజుల కేటాయింపులో.. క్విడ్ ప్రోకో వ్యవహారాల్లో శ్రీలక్ష్మి కీలక పాత్ర పోషించారని కోర్టుకు వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం.. కేసు ఈ దశలో ఉన్నప్పుడు ఆమె పేరు తొలగింపు అసాధ్యమని తేల్చి చెప్పింది. సిబిఐ చూపిన అభియోగాలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నందున. ట్రయల్ కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సిందేనని తేల్చి చెప్పింది. దీంతో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి చిక్కులు తప్పేలా లేవు.ఓబులాపురం మైనింగ్ కేసుకు సంబంధించి సిబిఐ ప్రత్యేక కోర్టులో విచారణ కొనసాగింది. ఇప్పటికే ఈ కేసులో నిందితులందరికీ జైలు శిక్ష ఖరారు అయ్యింది. ఒక్క శ్రీ లక్ష్మి గతంలో హైకోర్టు నుంచి డిశ్చార్జ్ ఉత్తర్వులు తెచ్చుకున్నందున ఆమెపై విచారణ జరగలేదు. అయితే తాజాగా ఆమె సుప్రీంకోర్టులో పిటిషన్ ను కొట్టివేయడంతో ఆమెకు సైతం శిక్ష తప్పదని ప్రచారం నడుస్తోంది. వాస్తవానికి చాలా రోజులపాటు ఆమె రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తెలంగాణ నుంచి ఏపీకి వచ్చారు. ఆమెకు అప్పట్లో జగన్ సర్కార్ ప్రాధాన్యమిచ్చింది. టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రం ఆమెకు పోస్టింగ్ దక్కలేదు

## 23 తర్వాత పరిషత్ ఎన్నికల నోటిఫికేషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 18, తెలంగాణలో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు పూర్తి కావడంతో ఇప్పుడు అందరి దృష్టి పరిషత్ ఎన్నికలపై పడింది. ఈ క్రమంలోనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం తెలంగాణ సర్కార్ సమాయత్తం అవుతోంది. దీంతోపాటు జీహెచ్ఎంసీ ఎన్నికలు, రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించి చర్చించేందుకు ఈనెల 23న తెలంగాణ కేబినెట్ భేటీ జరగనుంది. ఈ మంత్రివర్గ సమావేశం తర్వాత.. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై ఒక క్లారిటీ రానుందని తెలుస్తోంది.రాష్ట్రంలో మరో ఎన్నికలకు రంగం సిద్ధం అవుతోంది. సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికలు పూర్తి కావడంతో రేవంత్ రెడ్డి సర్కార్.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. త్వరలోనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తులు చేస్తోంది. ఇందులో భాగంగానే ఈనెల 23వ తేదీన తెలంగాణ మంత్రి వర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ భేటీలోనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలతోపాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల నిర్వహణపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 23వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ మంత్రిమండలి సమావేశం కానుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై.. సీఎం, మంత్రులు చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. మరీ ముఖ్యంగా తెలంగాణ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై కీలక చర్చలు జరపనున్నారు. అదే సమయంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పరిషత్ ఎన్నికల గడువు పూర్తి కావడం.. ఇటీవలె సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ముగియడంతో.. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే యోచనలో రేవంత్ సర్కార్ ఉంది.అదే సమయంలో త్వరలోనే జీహెచ్ఎంసీ పాలకవర్గం గడువు కూడ ముగియనుండటంతో ఆ ఎన్నికలపైనా కేబినెట్ భేటీలో చర్చలు జరపనున్నారు. ఇక ఇటీవలె జీహెచ్ఎంసీని 3 కార్పొరేషన్లుగా విభజించగా.. ఎన్నికలు ఎలా నిర్వహించాలి, ఎలాంటి సమస్యలు ఎదురవుతాయి, వాటిని ఎలా అధిగమించాలి అనే దానిపై చర్చించనున్నారు.మరోవైపు.. ఈ మంత్రి వర్గ సమావేశానికి ముందే తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక సంఘటన చోటు చేసుకోనుంది. ఈ నెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు దేశ రాజధాని ఢిల్లీలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన ఏఐసీసీ వేదికగా కీలక భేటీ జరగనుంది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా రాష్ట్ర మంత్రివర్గం మొత్తం ఢిల్లీకి వెళ్లనుంది.కేబినెట్ భేటీకి ముందు హస్తం పార్టీ అధిష్ఠానంతో జరగనున్న ఈ భేటీ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు.. ఆ తర్వాత జరిగే కేబినెట్ భేటీలో ఏం చర్చిస్తారు అనేది ఇప్పుడు తెలంగాణలో ఆసక్తిగా మారింది.

# అధికారమే పరమావధి

## విలువలు, సిద్ధాంతాలు జూన్నాస్త్రె

హైదరాబాద్, ఫిబ్రవరి 18, రాజకీయం అంటేనే అవకాశవాదం అని నేటి నేతలు మరోసారి నిరూపించారు. సిద్ధాంతాలు, విలువలు, పార్టీ జెండాలు.. ఇవన్నీ కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితమని, అధికారం చేతికి చిక్కే అవకాశం వస్తే శత్రువునైనా కౌగిలించుకోవడానికి సిద్ధమని తెలంగాణ మున్సిపల్ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. నిన్నటి వరకు ఒకరిపై ఒకరు నిప్పులు కురిపించుకున్న నేతలు, నేడు పదవుల పంపకాల కోసం 'భాయీ-భాయీ' అంటూ చేతులు కలపడం చూస్తుంటే సామాన్య ప్రజలు విస్తుపోతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 36 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు. దీంతో పార్టీలు తమ రాజకీయ వైరాన్ని పక్కనపెట్టి చేతులు కలిపాయి. ఆదిలాబాద్ లో బిజెపి ఎక్కువ స్థానాలు గెలిచినప్పటికీ, కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎంలు ఏకమై బిజెపిని అధికారానికి దూరం చేశాయి. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిని ఛైర్‌పర్సన్‌గా నిలబెట్టి గెలిపించింది. భైంసా ఎంఐఎం కంచుకోట. ఇక్కడ బిజెపి రెబల్ అభ్యర్థికి కాంగ్రెస్, స్వతంత్రులు మద్దతు ఇవ్వడం గమనార్హం. నర్సాపూర్, ఆమనగల్లులో కాంగ్రెస్, బిజెపిలు పరస్పరం సహకరించుకున్నాయి. కాంగ్రెస్‌కు ఛైర్మన్ పదవి దక్కితే, బిజెపి వైస్ ఛైర్మన్ పదవిని తీసుకుంది. మెదక్ లో బిజెపి గైర్హాజరు కావడం ద్వారా కాంగ్రెస్ ఎమ్మెల్యే ఓటుతో అక్కడ కాంగ్రెస్ పీఠాన్ని దక్కించుకుంది. ఇస్నాపూర్ లో బిజెపి ఎంపీ రఘునందన్ రావు తన ఓటును బిఆర్ఎస్ అభ్యర్థికి వేయడం ద్వారా అక్కడ బిఆర్ఎస్ గెలుపొందింది.మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో కనిపిస్తున్న దృశ్యాలు రాజకీయ దిగజారుడుతనానికి పరాకాష్టగా నిలుస్తున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఉప్పు-నిప్పులా ఉండే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొన్ని మున్సిపాలిటీల్లో ఒకే తాటిపైకి వచ్చాయి. "బిజెపి-బిఆర్ఎస్ ఒక్కటే" అని కాంగ్రెస్ విమర్శిస్తుంటుంది, "కాంగ్రెస్-బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం" చేసుకున్నాయని బీజేపీ ఆరోపిస్తుంటుంది. కానీ, తీరా పదవుల విషయానికొచ్చేసరికి ఈ ఆరోపణలన్నీ గాలికి కొట్టుకుపోయాయి. కేవలం అధికారం దక్కించుకోవడమే పరమావధిగా, ప్రజల తీర్పును అపహాస్యం చేస్తూ ఈ 'మిలాఖత్' రాజకీయాలు సాగుతున్నాయి.ప్రతి పార్టీకి ఒక సిద్ధాంతం ఉంటుంది. ప్రజల ముందుకు వెళ్లేటప్పుడు తాము ఫలానా పార్టీకి వ్యతిరేకమని, వారి పాలన అస్తవ్యస్తమని గొంతు చించుకుని ప్రచారం చేస్తారు. కానీ, ఫలితాల తర్వాత మ్యాజిక్ ఫిగర్ రాకపోతే, వెంటనే తమ బద్ధశత్రువుతోనే జతకడతారు. ఇది ఓటర్లను మోసం చేయడమే. ప్రజలు ఒక పార్టీ సిద్ధాంతాన్ని నమ్మి ఓటేస్తే, గెలిచిన ప్రతినిధులు మాత్రం తమ స్వప్రయోజనాల కోసం వ్యతిరేక పార్టీతో చేతులు కలపడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు.ముఖ్యంగా మున్సిపల్ చైర్మన్ గిరి దక్కించుకోవడం వెనుక కేవలం రాజకీయ అధికారం మాత్రమే కాదు, ఆర్థిక ప్రయోజనాలు కూడా ముడిపడి ఉంటాయనేది బహిరంగ రహస్యం. భూములకు అనుమతులు, టెండర్లు, నిధుల మంజూరు వంటి అంశాల్లో చక్రం తిప్పవచ్చనే ఆశతోనే, నేతలు తమ ఆత్మగౌరవాన్ని కూడా పక్కన పెట్టి పొత్తులకు సిద్ధపడుతున్నారు.ఈ వింత పోకడల వల్ల అత్యంత నష్టపోయేది క్షేత్రస్థాయిలో ఉండే కార్యకర్తలే. ఎన్నికల సమయంలో తమ పార్టీ గెలవాలని, ప్రత్యర్థి పార్టీ నాయకులతో గొడవలకు దిగి, కేసులు వేయించుకుని, శత్రుత్వం పెంచుకునేది కార్యకర్తలు. తమ నాయకుడు గెలవగానే తమ కష్టాలు తీరుతాయని ఆశిస్తారు. కానీ, గెలిచిన తర్వాత అదే నాయకుడు ప్రత్యర్థి పార్టీ నేతతో కలిసి విందులు ఆరగిస్తూ, పదవులు పంచుకుంటూ ఉంటే.. ఆ కార్యకర్తలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తల పట్టుకుంటున్నారు.తెలంగాణలో చోటు చేసుకుంటున్న ఈ 'అడ్డగోలు' పొత్తులు ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నాయి. రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం సిద్ధాంతాలను వదిలేస్తే, వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతుంది. పదవుల కోసం పడి చచ్చే నేతలు.. తాము ఎవరి కోసం ఈ పదవులు చేపట్టామో, ఎవరి ఓట్లతో గెలిచామో ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. పార్టీల మధ్య ఈ అపవిత్ర కలయికలు దేశ రాజకీయాలకే చేటు. ఇప్పటికైనా నేతలు తమ వైఖరి మార్చుకోకపోతే, భవిష్యత్తులో ప్రజలే వారిని రాజకీయ తెర నుంచి తప్పించడం ఖాయం.

# వికారాబాద్ కు రైల్వే లైన్

హైదరాబాద్, ఫిబ్రవరి 18, కేంద్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న తెలుగు రాష్ట్రాల్లో రైల్వే లైన్ల విస్తరణ ఆశించిన స్థాయిలో జరగడం లేదు. నిధుల కేటాయింపులో వివక్ష చూపుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. అయితే బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే కన్నా రోడ్ల విస్తరణపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా అనేక రహదార్లను జాతీయ రహదారులుగా మార్చింది. తాజాగా కొత్త రైల్వేలైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దక్షిణ తెలంగాణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమైన వికారాబాద్?కృష్ణా రైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర నివేదిక రైల్వే బోర్డుకు చేరింది. రూ.2,750 కోట్ల వ్యయంతో 130.28 కిమీ దూరం విస్తరించిన ఈ మార్గం ఆమోదం పొందితే పరిగి, కొడంగల్, మక్తల్, నారాయణపేటలకు రైలు కనెక్టివిటీ వస్తుంది.తొలుత 120 కిమీగా డీపీఆర్ రూపొందించారు. తాజాగా 130.28 కిమీలకు పెంచారు. ఈ లైన్ భూసేకరణ ఖర్చు రాష్ట్రమే భరిస్తుంది. కేంద్రం ఆర్థిక లాభాలపై అభ్యంతరాలు ఉన్నప్పటికీ, ప్రాంతీయ అభివృద్ధి కోసం ముందుకు వచ్చింది. టేకల్‌కోడ్ లైమ్‌స్టోన్ నిక్షేపాలు, సిమెంట్, జౌళి పరిశ్రమలకు ఈ రైల్వేలైన్ దోహదపడుతుంది.కొత్త రైల్వే లైన్ నిర్మాణానిక సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక కృషి చేశారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన సీఎం ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ధాన్యం, పత్తి, మిర్చి రవాణా, ఎరువుల సరఫరా, గ్రానైట్ ఎగుమతులకు మార్గం సులభతరమవుతుందని, కొత్త పెట్టుబడులు వస్తాయని తెలిపారు.కొత్త రైల్వేలైన్‌తో పరిగి, కొడంగల్, దౌల్తాబాద్, మక్తల్, నారాయణపేటలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు ఊపందుకుంటాయి. గోవా, హుబ్లీ మార్గాలు దగ్గరవుతాయి. దక్షిణ తెలంగాణ ఆర్థిక దిశను ఇది మలుపు తిప్పుతుందని అంచనా.

# మదనపల్లి ఘటన నేపథ్యం గంజాయి ప్రభావమే

### రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేసి

### డ్రగ్స్ ను అరికట్టాలి

### మాజీ పార్లమెంటు సభ్యులు పెనుమల్లి మధు

ఏడేళ్ల పసిపాపపై అత్యాచారం జరిపి, దారుణంగా హత్య చేసిన ఘటనలో నిందితుడు డ్రగ్స్ స్వీకరించి ఉన్నారన్న వార్త తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు అన్నారు. తిరుపతి సిపిఎం కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పెరిగిపోతున్న డ్రగ్ ప్రభావం గురించి ప్రజలు ఆందోళనతో ఉన్నారని, స్కూళ్లు, కళాశాలల వద్ద డ్రగ్స్ అమ్మకాలు పెరిగాయని వివరించారు. 7 ఏళ్ల పసిపాపను సైతం కన్ను మిన్ను కానకుండా అత్యాచారానికి పాల్పడడం వెనుక గంజాయి ప్రభావం ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల కారణంగా హత్యలు, అత్యాచారాలు, దాడులు సంఖ్య పెరిగిందని ఆరోపించారు. డ్రగ్స్ మాఫియా తీవ్రతను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పున్నయ్య కమిషన్ తరహాలో రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేయాలని మాదక ద్రవ్యాల తీవ్రతను గమనించి నిర్దిష్ట సూచనలు చేయడం ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చని అన్నారు. తాజాగా అనకాపల్లి పట్టణంలో 1000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది అన్నారు. విశాఖ జైలులో మాదకద్రవ్యాల నిందితులతో జైలు సామర్థ్యాన్ని మించి నిండిపోయిందని స్వయంగా జైలు సూపరిండెంట్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. టన్నుల కొద్ది గంజాయి నిల్వలు దొరుకుపోతున్నాయి అంటే రాష్ట్రంలో నేరస్తుల ప్రభావం ఎలా ఉందో అర్థమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నేతలు కందారపు మురళి, టి.సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# శంషాబాద్ ధర్మగిరి టెంపుల్ గంజాయి కలకలం

## గంజాయిని దేవుడికి ప్రసాదంగా పెట్టిన యువకులు

రంగారెడ్డి బడంగ్ పేట్ కు చెందిన చరణ్ తో పాటు అతని స్నేహితులు శివరాత్రి సందర్భంగా శివుడికి గంజాయిని ప్రసాదంగా పెట్టారు. గంజాయిని ప్రసాదంగా పెట్టే వీడియోను తీసి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ చేసారు. అందరూ కొబ్బరికాయ కొట్టేలాగా కాకుండా మేము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియో తీసారు. ఇంస్టాగ్రామ్ లో రీల్ హల్ చల్ కావడంతో నెటిజెన్లు హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ కు ఫిర్యాదు చేసారు. దాంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. యువకులు బడంగ్పేట్ కు చెందిన వారిగా గుర్తించారు. యువకుల కోసం గాలిస్తున్నారు. ఇలాంటి రీల్స్ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

# పూరి గుడిసెలో అగ్ని ప్రమాదం

తిరువూరు పట్టణం బైపాస్ రోడ్ పశువుల సంత లో గ్యాస్ లీకై పూరి గుడిసె హోటల్ పూర్తి గా దగ్ధం అయింది. కొంత నగదు, చిన్నపాటి వస్తువులు అగ్ని ఆహుతి కి కాలి బూడిదైయ్యాయి. తిరువూరు పశువుల సంత లో నెక్కడుపు విజయ కుమారి చిన్నపాటి హోటల్ ఏర్పాటు చేసుకొని గత 30 ఏళ్లుగా టిఫిన్ సదుపాయాన్ని కల్పిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం టిఫిన్ ఏర్పాటు సమయంలో గ్యాస్ లీక్ అవడంతో మంటలు అంటుకోవడంతో పాక అంటుకుపోయింది

# పుర పోరు ముగిసింది...ఫలితాల సెగ మాత్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 18, తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం ముగిసింది. రాష్ట్రంలోని ఎనిమిది మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆధిక్యాన్ని కట్టబెట్టాయి. నగర ఓటరు నాడి ఎటువైపు ఉందో స్పష్టం చేస్తూ.. ఎనిమిదిలో ఆరు కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకోగా, బీజేపీ, సీపీఐ తలో స్థానాన్ని దక్కించుకున్నాయి. ఒకప్పుడు నగరాలపై ఏకఛత్రాధిపత్యం వహించిన భారత్ రాష్ట్ర సమితి ఈ ఎన్నికల్లో ఒక్క కార్పొరేషన్‌ను కూడా గెలుచుకోలేకపోవడం గమనార్హం.

8 కార్పొరేషన్ల మేయర్, డిప్యూటీ మేయర్లు:

నిజామాబాద్: మేయర్ ? దండుగు సత్యనారాయణ (కాంగ్రెస్). డిప్యూటీ మేయర్ ? రహీముద్దీన్ (కాంగ్రెస్)

మంచిర్యాల: మేయర్ ? కారుకురి వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్- పి. మహేష్

మహబూబ్‌నగర్: మేయర్- కె. నిర్మల (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్ ? నరసింహులు (కాంగ్రెస్)

రామగుండం: మేయర్ ? ఎం. జ్యోతి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్ ? శ్రీనివాస్ (కాంగ్రెస్)

నల్గొండ: మేయర్ ? ఎం. రవీందర్ రెడ్డి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్ ? అబ్దుల్ నబీ (కాంగ్రెస్)

కొత్తగూడెం : మేయర్ ? మేకా వెంకటేశ్వర్లు (సీపీఐ), డిప్యూటీ మేయర్ ? బి. రామ్మోహన్ (కాంగ్రెస్)

కరీంనగర్: మేయర్ కొలగాని శ్రీనివాస్ (బీజేపీ), డిప్యూటీ మేయర్ ? సునీల్ రావు (బీజేపీ)

సూర్యాపేట : మేయర్ ? ఎస్. ప్రకాష్ (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్ ? జి. లక్ష్మి (కాంగ్రెస్)

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే జరిగిన ఈ మున్సిపల్ ఎన్నికలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. నిజామాబాద్ వంటి చోట్ల బీజేపీకి మెజారిటీ ఉన్నా, ఎక్స్-అఫీషియో ఓట్లు, స్వతంత్రుల మద్దతును కూడగట్టడంలో కాంగ్రెస్ సఫలమైంది. గృహజ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం వంటి గ్యారెంటీ పథకాల ప్రభావం పట్టణ ఓటర్లపై స్పష్టంగా కనిపించింది. అంతర్గత విభేదాలు పక్కన పెట్టి మంత్రులు, ఎమ్మెల్యేలు తమ తమ జిల్లాల్లో పార్టీని గెలిపించడంపై దృష్టి పెట్టారు.కరీంనగర్ లో బీజేపీ తన ఉనికిని చాటుకుంది. మున్సిపల్ కార్పొరేషన్‌ను కైవసం చేసుకుంది. మేయర్‌గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు ఎన్నిక కావడంతో కాషాయ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన సొంత గడ్డపై పట్టు నిలుపుకోవడం పార్టీకి జాతీయ స్థాయిలోనూ బలాన్నిచ్చింది. ఇక్కడ చివరి నిమిషంలో బీఆర్ఎస్ తటస్థంగా ఉండిపోవడంతో బీజేపీకి విజయం దక్కింది. మరోవైపు, కాంగ్రెస్ మద్దతుతో కొత్తగూడెం మేయర్ పీఠం సీపీఐ పరం కావడం విశేషం. కార్మిక క్షేత్రంలో ఎర్రజెండా ప్రాబల్యం తగ్గలేదని ఇది నిరూపించింది.ఈ ఎన్నికల్లో ఒక్క కార్పొరేషన్‌ను కూడా దక్కించుకోలేకపోవడం బీఆర్ఎస్‌కు చావుదెబ్బ. కీలక నేతలు కాంగ్రెస్‌లోకి ఫిరాయించడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలహీనపడింది. పట్టణ ప్రాంతాల్లో పదేళ్ల అభివృద్ధిని ప్రజలకు వివరించడంలో పార్టీ విఫలమైంది.

అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత క్యాడర్‌లో నెలకొన్న నైరాశ్యం ఓటింగ్ శాతంపై ప్రభావం చూపింది.ఈ ఫలితాలు కేవలం మున్సిపల్ ఎన్నికలకే పరిమితం కావు. రాబోయే ఎన్నికలకు ఇవి దిక్సూచిగా మారనున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సాధించిన ఈ విజయం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరిచింది. పట్టణాల్లో తామే ప్రత్యామ్నాయమని బీజేపీ చాటిచెప్పింది. బీఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి ఇప్పుడు పునరాలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.తెలంగాణలో 'పుర' పోరు ముగిసినా, దీని ఫలితాల సెగ మాత్రం చిరకాలం ఉండనుంది. మేయర్ పీఠాలను దక్కించుకున్న నేతలు ఇప్పుడు నగరాభివృద్ధిపై దృష్టి సారించాల్సి ఉంది. ఓటర్లు ఇచ్చిన ఈ తీర్పును గౌరవిస్తూ, పాలనలో పారదర్శకత చూపితేనే ఈ విజయం సార్థకమవుతుంది.

# మిడిల్ క్లాస్ సొంత ఇంటి కలనెరవేరే

హైదరాబాద్, ఫిబ్రవరి 18, హైదరాబాద్ నగరంలో సొంతిల్లు కట్టుకోవాలనుకునే మధ్యతరగతి ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగు రోడ్డు మధ్య మిడిల్ క్లాస్ ప్రజలకు తక్కువ ధరకే ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఈ ఇళ్ల నిర్మాణం ఉంటుందని అన్నారు.హైదరాబాద్ నగరంలో లేదా శివారు ప్రాంతంలో ఇల్లు కట్టుకోవాలని మధ్య తరగతి ప్రజలు కలలు కంటుంటారు. అయితే ప్రస్తుతం ఇళ్ల ధరలు ఆకాశానికి చేరుకున్నాయి. శివారు ప్రాంతాల్లోనూ ఇళ్ల ధరలు లక్షల్లో పలుకుతున్నాయి. దాదాపు రూ.60-70 లక్షలు వెచ్చించనిదే ఇల్లు దొరకని పరిస్థితి. ఈ నేపథ్యంలో మిడిల్ క్లాస్ ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. ఈ మేరకు గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు - ఔటర్ రింగు రోడ్డు పరిధిలో మధ్య తరగతి ప్రజల కోసం తక్కువ ధరకే ఇళ్లను నిర్మించి ఇస్తామని పొంగులేటి వెల్లడించారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో హౌసింగ్ పాలసీపై మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించిన పొంగులేటి గతంలో కేపీహెచ్‌బీలో నిర్మించిన మాదిరిగానే ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు. ఇందుకోసం నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. కాగా, కనీసం వంద ఎకరాల్లో ఈ టౌన్‌షిప్‌ను అందుబాటులో తేవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని గతంలోనే మంత్రి పొంగులేటి తెలిపారు.ఇక రాష్ట్రంలోని పట్టణాలు, నగరాల్లో నివసించే పేద, అల్ప ఆదాయ, మధ్యతరగతి వర్గాల వారికి అందుబాటులో తక్కువ ధరలకే ఇళ్లను అందించేందుకు సర్కార్ రెడీ అయింది. ఈ మేరకు ఎఫర్డబుల్ హౌసింగ్ పాలసీని తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఈ నెలాఖరులోగా అందుకు సంబంధించిన మార్గదర్శకాల ముసాయిదాను రేవంత్ ప్రభుత్వం రూపొందించనుంది. ఈ మేరకు పాలసీ రూపకల్పనకు 'రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్' ద్వారా సీబీఆర్ఐ కన్సల్టెన్సీ సంస్థను ఎంపిక చేసింది.మొత్తం మూడు దశల్లో మధ్యతరగతి ప్రజలకు ఇళ్ల సముదాయాలను నిర్మించనున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని మురికివాడల్లోనే పలు అంతస్తుల్లో భవనాలను నిర్మించి పేద ప్రజలకు అందించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్ ఫోర్త్ సిటీలోనూ పెద్దఎత్తున గృహ సముదాయాల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. వరంగల్, కరీంనగర్, నల్గొండ వంటి టైర్ -2 పట్టణాల్లోనూ ఇళ్ల టవర్లను ఏర్పాటుచేసేలా రేవంత్ ప్రభుత్వం మార్గదర్శకాలను రూపొందిస్తోంది.

# మున్సిపల్ ఎన్నికల్లో పై బీజేపీ ఆత్మవిమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 18, తెలంగాణలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఫిబ్రవరి 11న ఎన్నికలు జరిగాయి. 13న కౌంటింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. 2,569 వార్డుల్లో 1,530 స్థానాలు గెలిచి పట్టణ రాజకీయాల్లో బలం చాటుకుంది. కార్పొరేషన్లలో 140 సీట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఇక బీఆర్ఎస్ 781 వార్డులు, కార్పొరేషన్లలో 53 మాత్రమే గెలిచి ద్వితీయ స్థానంలో ఉంది. జాతీయ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ 245 వార్డులు, కార్పొరేషన్లలో 66 డివిజన్లు గెలిచింది. అయితే గతంతో పోలిస్తే బీజేపీ సీట్లు గణనీయంగా తగ్గాయి. ఎంపీలు, ఎమ్మెల్యే సీట్లు పెరిగినా.. ఆ తర్వాత జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బలం తగ్గడం ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది.ఇక మున్సిపల్ ఎన్నికల్లో 26 మున్సిపాలిటీల్లో ఎలాంటి పార్టీకీ మెజారిటీ లేకపోవడంతో స్వతంత్రులు, వామపక్షులు కీలకం. కాంగ్రెస్ ఎక్కువ స్థానాలు సాధించేందుకు కొఆప్షన్ వ్యూహాలు రూపొందిస్తోంది. కాంగ్రెస్ పంచాయతీ విజయాల తర్వాత పట్టణాల్లో కూడా బలపడింది. బీఆర్ఎస్ పట్టణ ప్రజల అసంతృప్తికి గురై చతికిలబడింది. బీజేపీకి ఎమ్మెల్యేలు, ఎంపీల ప్రాంతాల్లో (ఆదిలాబాద్, కామారెడ్డి) మెరుగైన ఫలితాలు వచ్చినా, మొత్తంగా తగ్గుదల. భైంసాలో రెబెల్స్ విజయం పార్టీ అంతర్గత సమస్యలను తెలియజేస్తోంది.పట్టణ ఓటర్లు స్థానిక సమస్యలు పరిష్కరించే అభ్యర్థులకు ప్రాధాన్యం ఇచ్చారు. కేంద్రం పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నేరుగా నిధులు ఇస్తున్నా.. బీజేపీని ఆదరించలేదు. బీజేపీని జాతీయ పార్టీగా, దేశ రక్షణ పార్టీగానే తెలంగాణ ప్రజలు చూస్తున్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించే పార్టీగా భావించడం లేదు. ఈ విషయపై బీజేపీ దృష్టి పెట్టాలి. బీజేపీ బలం తగ్గడం తెలంగాణతోపాటు, దేశ విషయాలపై ప్రజల అభిప్రాయాన్ని సూచిస్తుంది.

# చిన్నశేష వాహనంపై

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం

తిరుపతి, 2026, ఫిబ్రవరి 18. హైదరాబాద్ జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజైన బుధవారం ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు ఐదు తలల చిన్నశేష వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల కోలాటాలు, మంగళ వాయిద్యాలు, ఇతర కళాప్రదర్శనల నడుమ వాహనసేవ అత్యంత రమణీయంగా సాగింది.చిన్నశేష వాహనం ? కుటుంబ శ్రేయస్సుచిన్నశేషుడిని వాసుకి(నాగలోకానికి రాజు)గా భావిస్తారు. శ్రీ వైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని సందర్శిస్తే భక్తులకు కుటుంబ శ్రేయస్సుతోపాటు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి.రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించనున్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

## రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు.

కమాన్ పూర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగిరి మండలం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు పేర్కొన్నారు.రామగిరి మండలం పోయిన రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ లో బుధవారం మురికి కాలువలలో పేర్కొని పోయిన చెత్తాచెదారం (షీల్ట్) తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని మురికి కాలువలో భారీగా చెత్తాచెదరం పేర్కొని పోయింది. ఈక్రమంలో స్పెషల్ డ్రైవ్ కింద ఈ పనులను ప్రారంభించడం జరిగింది. గ్రామంలోని అన్ని మురికి కాలువలలో షీల్ట్ తీయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు జక్కుల పద్మ చందన్, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నసీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్, స్థానిక నాయకులు సందెవేన కుమార్,ఖండే కిష్టయ్య, నగునూర్.శ్రీనివాస్, జంగేటి కుమార్, అల్లమ్ రాజేందర్,శ్యామ శ్యామసుందర్, మొగిలి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలుగు సినీ ఇండస్ట్రీ లో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్నా నటుడు డైరెక్టర్ కళాతపస్వి కె.విశ్వనాథ్

## -నేడు ఆయన జయంతి



కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకుడుగానే కాకుండా నటుడుగా కూడా తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకమైన పేజీలను ఏర్పరచుకున్నారు.. విశ్వనాథ్ గారి పూర్తి పేరు కాశీనాధుని విశ్వనాథ్.. ఈయన గుంటూరు జిల్లా రేపల్లెలో 1930 ఫిబ్రవరి 19న జన్మించారు. ఇక ఈయన విద్యాభ్యాసం మొత్తం అక్కడే హిందూ కాలేజీలో చదివారట. మొదట వారాహి స్టూడియోలో సౌండ్ ఆర్టిస్టుగా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈయన టాలెంట్ను నాగేశ్వరరావు గారు గుర్తించి ఆత్మగౌరవం అనే సినిమాతో డైరెక్టర్ గా అవకాశాన్ని కల్పించారు. ఆ తర్వాత ఈయన కెరియర్లో మలుపు తిప్పిన చిత్రం సిరిసిరిమువ్వ దీంతో ఈయన ప్రతిభ బయటికి వచ్చిందని చెప్పవచ్చు ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెలుగు తెరకు అందించారు విశ్వనాథ్ గారు.తెలుగు చిత్ర పరిశ్రమకు ఇంతటి గుర్తింపు తెచ్చిన విశ్వనాథ్ 50కుపైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. భారతీయ సంస్కృతికి చిహ్నమైన శాస్త్రీయ కళలను కథలుగా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించారు ఈయన. జాతీయ పురస్కారం గెలుచుకొని తెలుగు సినీ పరిశ్రమలోనే ఒక చరిత్రను సృష్టించారు. ఈయన కెరియర్లు స్వాతిముత్యం స్వయంకృషి శుభలేఖ తదితర చిత్రాలు అందర్నీ ఆలోచింపజేసేలా కనిపిస్తూ ఉంటాయి. 2016లో ఈయన దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకున్నారు.. 1992లో రఘుపతి వెంకయ్య పురస్కారంతోపాటు పద్మశ్రీ అవార్డును కూడా అందుకోవడం జరిగింది. ఈయన 92 సంవత్సరాల వయస్సు లో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతు ఫిబ్రవరి 2, 2023 గురువారం రోజున హైదరాబాదులోని ఒక ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాత్రి ఈయన మరణించారు.

# జీవన్గి కుస్తీ-పోటీలో ఫైనల్లో పైల్వాన్

## మొదటి బహుమతి గెలుపొందిన కర్ణాటక వాసి సేడం మహేష్

## -రెండో బహుమతి మహారాష్ట్ర రామలింగ్

## బహుమతులు అందజేసిన ఆలయ కమిటీ పూజారులు

బషీరాబాద్ మండలంలో కర్ణాటక సరిహద్దులో ఉన్న జీవన్గి గ్రామంలో వెలిసిన అతి పూర్వకమైన శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాల సందర్భంగా 40 సంవత్సరాల నుండి ఒక ఆనవాయితీగా వస్తున్న అవే ఈ కుస్తీ పోటీలు మంగళవారం కాగ్నా నది ఒడ్డున వెలిసిన శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం దగ్గర ఇసుక దిమ్మెలలో కుస్తీ పోటీలు ప్రారంభమైంది ఇక్కడ చిన్నపిల్లల నుండి సుమారుగా పది సంవత్సరాల వారు పూజ టెంకాయ నుంచి ప్రారంభమై, ఇక నగదు రూపంలో నుండి కుస్తీల నగదు రూపాయలు పెరుక్కుంటూ పోతుంది, ఫైనల్ కి వచ్చేవరకు 4000 రూపాయల వరకు దేవస్థాన కమిటీ వారు అందజేయడం జరిగింది పక్క రాష్ట్రం నుండి కర్ణాటక, మహారాష్ట్ర గుల్బర్గా, బీదర్, వంటి జిల్లాల నుండి సుమారుగా 150 మంది యువకులు కుస్తీ పోటీలో పాల్గొనడానికి వచ్చారు, వికారాబాద్ జిల్లా నుండి, మరియు తాండూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుంచి కరణ్ కోట్, బషీరాబాద్, దామర్ చెడ్, గంగ్వార్, క్యాద్గిర, మైల్వార్, బషీరాబాద్, చంద్రవంచ, మంతటి, రెడ్డి ఘనపూర్, కొర్విచెడ్, మంతటి, రెడ్డి ఘనపూర్, దామర్చేడ్, అల్లాపూర్ ఇందర్ చెడ్, పలు గ్రామాల నుంచి భారీగా యువకులు 200 పైగా కుస్తీ పోటీలో పాల్గొనడం జరిగింది, ఆలయ కమిటీ వారు తాండూర్ డి.ఎస్.పి, సీఐ, ఎస్సైలు, కుస్తీ పోటీలను చూడడం జరిగింది ఇట్టి కుస్తీపోటులో గెలుపొందిన మొదటి బహుమతి సెడం మహేష్ కు 5తులాల వెండి కడియాన్ని, రెండవ బహుమతి మహారాష్ట్ర రామలింగ్ రెండున్నర తులాల వెండి కడియాన్ని ఆలయ కమిటీ పూజారులు గెలుపొందిన విజేతలకు శాల్వా పూలమాలతో సన్మానించి వెండి కడియాలను అందజేయడం జరిగింది...

# మెదక్ కలెక్టర్ కుజైలు శిక్ష

## నాలుగు వారాల గడువు

## సంచలనంగా మారిన వైనం



మెదక్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారంటూ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు హైకోర్టు జైలు శిక్ష విధించడం సంచలనంగా మారింది. చేగుంట మండలం బోనాల గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళ భూమి వివరాల కేసును పరిష్కరించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేసి భూ సమస్యను పరిష్కరించాలని హైకోర్టు కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఆదేశించింది. సమస్యను పరిష్కరించకుండా గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోలేదంటూ లక్ష్మీ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారించిన హైకోర్టు ఉద్దేశపూర్వకంగా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ. 2వేల జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. తరువాత తీర్పు అమలును నాలుగు వారాలపాటు నిలిపివేసింది. అపీల్ చేసుకునేందుకు కలెక్టర్ కు నాలుగు వారాల పాటు హైకోర్టు గడువు ఇచ్చింది.

# అనారోగ్యం బారిన పడిన వృద్ధ దంపతుల చికిత్స కీ 3000 రూపాయలను నీడ ఆర్థిక తోడ్పాటు.

**మానవత్వంలో ముందుంటున్నా నీడ మన 100 రూపాయలు సమాజం కోసం గ్రూప్ సభ్యులు : అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్.**

గోదావరిఖని లోని స్థానిక విఠల్ నగర్ కు చెందిన నీలం నర్సమ్మ మధునయ్య వృద్ధ దంపతులు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. పేద కుటుంబానికి చెందిన వీరికి ప్రభుత్వ పెన్షన్ మాత్రమే ఆసరాగా ఉంది. వీరి అనారోగ్య సమస్యల కారణంగా నెలకు నాలుగైదు వేల రూపాయలు మందుల ఖర్చు అవుతున్నాయి. శిథిలావస్థలో ఉన్న ఇంట్లో ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారు. వీరి దీనగాథను తెలుసుకున్న నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, మన 100 రూపాయల సమాజం కోసం గ్రూప్ నుండి 3000 రూపాయల ఆర్థిక సాయం అతిథి మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్ గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పూట గడవని పరిస్థితిలో ఉన్న వీరికి ఒక నెలకు సరిపడా మందులకు ఆర్థిక సాయం అందించిన నీడ మనవంద రూపాయల గ్రూప్ సభ్యులను అభినందించారు. ఎక్కడ ఆపద ఉంటే అక్కడ మన 100 రూపాయల గ్రూప్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు మర్చిపోలేనివని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఈ గ్రూపులో సభ్యులుగా చేరి ఇంకా ఎంతోమందికి సాయం చేసే అవకాశాన్ని కల్పించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్, నీడ సభ్యురాలు రూప, వార్డు ప్రజలు, కొత్త రవి డి. తిరుపతి, చెంద్రయ్య, రాజయ్య, రాజేష్వరి, కొమురయ్య, అంజయ్య, రాములు అనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి ఎరుగని ధీరుడు,హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్.

## -నేడు ఆయన జయంతి



ఓటమి ఎరుగని ధీరుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్.. ఆయన క్రీ.శ. ఫిబ్రవరి 19, 1630వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో శహజీ, జిజాబాయి పుణ్యదంపతులకు జన్మించాడు. వీరు మహారాష్ట్రలోని వ్యవసాయ కుర్మీ కులానికి చెందినవారు. జిజాబాయికి శంభాజీ తర్వాత పుట్టిన కొడుకులు అందరూ మృతి చెందగా ఆమె పూజించే దేవత అయిన శివై (పార్వతి) పేరు శివాజీకు పెట్టింది. శివాజీ తండ్రి షాహజీ నిజాంషాహిల ప్రతినిధిగా పనిచేస్తూ మొఘల్ రాజులకు వ్యతిరేకంగా అనేక యుద్ధాల్లో పాల్గొన్నాడు. షాజహాన్ దండయాత్ర చేసిన సమయంలో కీలకపాత్ర పోషించాడు. తన సహచరుడిని నిజాంషాహి ప్రభువు హత్యచేయించడంతో తిరుగుబాటు బావుటాను ఎగురవేసి స్వతంత్ర మరాఠా సామ్రాజ్య స్థాపనకు నాంది పలికాడు. రాజ్య విస్తరణ కోసం చేసిన యుద్ధాలలో పరాజయాన్ని చవిచూశాడు. తండ్రి వద్ద యుద్ధవిద్యలు, రాజనీతి మెలకువలు నేర్చుకున్న శివాజీ తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనేక నూతన యుద్ధతంత్రాలను రూపొందించాడు. సకలవిద్యలను అవపోసన పట్టిన ఆయన మరాఠాసామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలను రచించాడు. 17 సంవత్సరాల వయస్సులోనే సుల్తానులతో యుద్ధాలకు తలపడిన శివాజీ బీజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. యుద్ధ భయంకరుడుగా పేరుపొందిన అఫ్జల్ఖాన్ శివాజీ మెరుపు దాడులు, గెరిల్లా యుద్ధ పద్ధతులు తెలుసుకుని ఆయనను రెచ్చగొట్టేలా శివాజీకి ఇష్టదైవమైన భవానీదేవి ఆలయాన్ని కూల్చివేశాడు. అఫ్జల్ కుట్రలు తెలుసుకున్న శివాజీ ప్రతాప్ఘడ్ కోట లోనమావేశానికి అంగీకరిస్తాడు, ముందు జాగ్రత్తగా ఉక్కుకవచాన్ని ధరించి పిడిబాకును దాచుకుని చర్చలకు సిద్ధమవుతాడు. శివాజీ ని అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న అఫ్జల్ కత్తితో శివాజీపై దాడి చేస్తాడు, ఉక్కుకవచం కారణంగా రక్షించబడిన శివాజీ వెంటనే పిడిబాకులో దాడిచేస్తాడు, సైనికాధికారి చేతిలో అఫ్జల్ ఖాన్ మరణించగా మెరుపుదాడులో సైన్యాన్ని మట్టికరిపిస్తాడు. ప్రతాప్ ఘడ్ యుద్ధంతో శివాజీ కీర్తిప్రతిష్టలు భారతదేశమంతటా వ్యాపిస్తాయి. ఎందరో హిందూ రాజులు ఆయన కు సంఘీభావం తెలియజేస్తారు. అఫ్జల్ఖాన్ మరణాన్ని సహించలేని బీజాపూర్ సుల్తాన్ పదివేలమంది అతిబలవంతులైన సైనికులను శివాజీని అంతమొందించడానికి పంపిస్తాడు. ఐదు వేలమంది మరాఠాయోధులతో హరహరమహా దేవ అంటూ విజృంభించిన శివాజీ వారిని ఊచకోతకోశాడు. శివాజీ పరాక్రమాలను తెలుసుకున్న మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ముందుజాగ్రత్తగా అపారమైన సైనికశక్తిని, సిద్ది జోహార్ అనే సైనికాధ్యక్షుడిని కొల్హాపూర్లో మొహరిస్తాడు. సమీపంలోని పన్హాలా కోటలో వందలమంది అనుచరులతో ఉన్న శివాజీ విషయం తెలుసుకుని కోటనుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తాడు. ఈ యుద్ధంలో అతిఎక్కువమంది సైనికులను కోల్పోయిన శివాజీ సంధికి అంగీకరిస్తాడు. ఈ సంధిలో భాగంగా శివాజీ సామ్రాజ్యం స్వతంత్ర రాజ్యంగా గుర్తింపు, సిద్ది జోహార్ విజయానికి బహుమతిగా పన్హాలా కోట దక్కింది. సుల్తానులతో శివాజీ చేసిన ఆఖరు పోరు పవన్ ఖండ్ యుద్ధం.శివాజీతో యుద్ధంలో ఎలాగైనా విజయం సాధించాలన్న లక్ష్యంతో ఔరంగజేబు తన మేనమామ షాయిస్తాఖాన్ వెంట లక్షకు పైగా సైన్యాన్ని, ఆయుధాలను ఇచ్చి దక్కన్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశిస్తాడు. అయితే మొగల్సేనల ముందు మరాఠీ సేనలు నిలువలేక పోతారు. ఓటమిని అంగీకరించిన శివాజీ పూణే వదిలి వెళ్లిపోతాడు. శివాజీ నిర్మించిన లాలామహల్ లో షాయిస్తాఖాన్ నివాసం ఏర్పాటుచేసుకుని, శివాజీ దాడి నుంచి ముందస్తుజాగ్రత్తగా పూణే నగరమంతా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాట్లు చేసుకుంటాడు. మారువేషంలో వచ్చిన శివాజీ షాయిస్తాఖాన్ గదిలోకి చేరి కత్తితో దాడి చేస్తాడు. గాయపడిన ఖాన్ సైనికుల సహాయంతో ప్రాణాలు దక్కించుని ఔరంగజేబు వద్దకు చేరుతాడు. తిరిగి తన కోటను స్వాధీనం చేసుకున్న శివాజీ సూరత్ నగరం పై దాడి చేసి అపారమైన ధనాన్ని, ఆయుధాలను దోచుకుని తన సైన్యాన్ని బలోపేతం చేసుకునిక్రమంగా మొఘలులు, బీజాపూర్ సుల్తానుల కోటలను ఒక్కొక్కటిగా స్వాధీనం చేసుకుంటాడు. మొఘల్ సర్దార్గా ఉండడానికి అంగీకరించి 23కోటలను, నాలుగు లక్షల రూపాయలను చెల్లిస్తాడు. ఔరంగజేబు తన పుట్టినరోజు సందర్భంగా శివాజీని , అతని ఆరేళ్ల కొడుకు శంభాజీని ఆహ్వానించి నిండుసభలో అవమానపరుస్తాడు. మరాఠీ తిరుగుబాటుకు భయపడి శివాజీని హతమర్చకుండా అతిథిగృహంలోనే బందీచేస్తాడు. చాకచక్యంతో అక్కడినుంచి తప్పించుకున్న శివాజీ రహస్యంగా తన కార్యకలాపాలు నిర్వహిస్తూ 1674 నాటికి లక్షమంది సుశిక్షితులైన సైన్యాన్ని, ఆయుధాలను, అశ్వాలను, గుఢాచారి వ్యవస్థను, నౌకావ్యవస్థను ఏర్పాటుచేసుకుంటాడు. శ్రీశైలం వచ్చి అక్కడ భవానీదేవిని ధ్యానిస్తాడు. ఆయన భక్తికి మెచ్చిన దేవి ప్రత్యేక్షమై ఖడ్గాన్ని ప్రసాదిస్తుంది.(ఇప్పటికీ ఆ ఖడ్గం మ్యూజియంలో ఉంది.) మరాఠ సామ్రాజ్యాన్ని విస్తరించాలన్న ఆకాంక్ష, దేవి ఆశీస్సులు ఉన్న ఖడ్గంతో శివాజీ ఎన్నో కోటలను సులువుగా స్వాధీనం చేసుకున్నాడు. కొండ కోట ను స్వాధీనం చేసుకోవడానికి అత్యంత గొప్ప సైనికాధికారిగా పేరు తెచ్చుకున్న తానాజీని పురమాయిస్తాడు శివాజీ. కోట నిర్మాణాన్ని క్షుణ్ణంగాపరిశీలించిన తానాజీ యశ్వంతి అనే ఉడుముకు తాడు కట్టి కొండపైకి విసిరి, ఆ తాడు సాయంతో కోట లోకి ప్రవేశించి కోటను స్వాధీనం చేసుకుంటాడు. అయితే ఈ పోరులో తానాజీ మరణిస్తాడు. కోటను గెలిచాం కాని సింహాన్ని కోల్పోయామని ఆవేదన చెందిన శివాజీ ఆ కోటను సింహఘడ్ గా మార్చాడు. మరాఠాసామ్రాజ్యాన్ని వ్యాపించచేసిన శివాజీకి రాయఘడ్ కోటలో వేదపఠనాల మధ్య క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ ఛత్రపతి బిరుదును ప్రదానం చేస్తారు. ఎన్నో కోటలపై దండయాత్రలు చేసిన శివాజీ ఏ మతానికి చెందిన పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదు. మొగలులకు, సుల్తాన్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన కొలువులో అనేకమంది ముస్లింలు ఉండేవారు. సైన్యంలో మూడొంతులు ముస్లింలే. శివాజీకి సర్వసైన్యాధ్యక్షులుగానూర్ఖాన్, సిద్ధిక, నావికాదళానికి ఇబ్రహీం ఖాన్, మందుగుండు విభాగానికి అధ్యక్షుడుగా సిద్ది ఇబ్రహీం బాధ్యతలు నిర్వహించేవారు. పరస్థీలను మాతృ సమానురాలుగా చూసిన గొప్ప వ్యక్తి శివాజీ. గెరిల్లా విధానంలో పోరాటం, కొత్త ఆయుధాలను కనుగొనడం శివాజీ అవలంభించిన యుద్ధవ్యూహాలు. 27 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం అనేక యుద్ధాలు చేస్తూ మూడువందల కోటలను తన ఆధీనంలో ఉంచుకుని, లక్షమంది సైన్యాన్ని తయారు చేసిన శివాజీ కొండలపై సాంకేతిక విలువలతో శత్రుదుర్భేధ్యమైన కోటలను నిర్మించడంలో ప్రపంచఖ్యాతిని సొంతం చేసుకున్నాడు. నాసిక నుంచి మద్రాసు వరకు 1200 కిలోమీటర్ల మధ్య 300 కోటలు నిర్మించాడు. తన సామ్రాజ్యంలో అన్ని మతాల వారిని సమానంగా చూసిన ఆయన అనేక దేవాలయాలతో పాటు మసీదులను కూడా నిర్మించాడు. మతసామరస్యానికి ప్రతీకగా సాగిన శివాజీ పరిపాలన ను ఉదాహరించవచ్చు. ఏప్రిల్ 3, 1680న శివాజీ మరణం తరువాత ఆయన కుమారుడు శంభాజీ రాజ్యపాలన బాధ్యతలు చేపట్టి తండ్రికి తగ్గ తనయుడిగా మొగల్లను ఎదుర్కొన్నాడు. జనరంజకంగా పరిపాలన సాగించాడు.

# పచ్చదనానికి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత

## ఆర్ ఉ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

అమరావతి జాతీయ రహదారులు ఉ రాష్ట్ర రహదారుల విస్తరణ పనులు చేపట్టేటప్పుడు రోడ్ల విస్తరణ భాగంలో అడ్డు వచ్చే చెట్లను మాత్రమే తొలగిస్తున్నామని అసెంబ్లీలో ఆర్ ఉ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడించారు.రోడ్ల విస్తరణలో భాగంగా భారీ చెట్లు తొలగింపుపై అసెంబ్లీలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

జాతీయ రహదారుల పచ్చదనం కోసం సివిల్ పనుల ఖర్చులో 1%, హైవేల వెంబడి మొక్కల పెంపకం, నిర్వహణ కోసం కేటాయిస్తాం. ఈ మార్గదర్శకాల ప్రకారం రోడ్డు మధ్యభాగంలో ఉ రహదారి రెండు వైపులా అవెన్యూ మొక్కల నాటడం వంటి పనులు చేపట్టాం.. రాష్ట్ర రహదారులకు సంబంధించి "రైట్ ఆఫ్ వే (భీతిఐప్లటి నీట చిజీఎ)" భూమి అందుబాటులో ఉన్న చోట రోడ్డుకు ఇరువైపులా చెట్ల పెంపకం జరుగుతోంది. రైట్ ఆఫ్ వే" అందుబాటులో లేని పక్షంలో, అటవీ శాఖ అనుమతులతో ఉన్న మార్గదర్శకాల ప్రకారం అటవీకరణ కోసం గుర్తించిన భూములలో మొక్కల పెంపకం జరుగుతోందని అన్నారు.ఇంకా, ఏళ్ల తరబడి ఉన్న చెట్లు ఉ భారీ చెట్లను ఇతర ప్రాంతాలకు మార్చి నాటుటకు (ఙతీణనిబశ్రీబఅ్‌ష్ట్రఱశీఅ) చర్యలు తీసుకోబడుతున్నాయి. నేడు యలమంచిలి నియోజకవర్గంలోనే దాదాపు 18 చెట్లను నాటాం. ×గతంలో సచివాలయంకు వచ్చే రహదారిలో చెట్లన్నీ ఎండిపోయిన పరిస్థితి... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని సంరక్షించుకుంటున్నాం. సీఎం, డిప్యూటీ సీఎం సూచనల మేరకు రహదారులకు ఇరువైపులా చెట్లు పెంచుతూ, పచ్చదనానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుంది. గతంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్క రోజు మీటింగ్ కోసం వందల సంవత్సరాల నాటి మొక్కలను నరికివేసిన దుస్థితి వుందని అన్నారు.

కూటమి ప్రభుత్వంలో వన సంరక్షణ వంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణం ? పచ్చదనంకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు.

## శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు శాంతియుతంగా నిర్వహించండి

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎస్పీ డి.జానకి




మహబూబ్ నగర్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జిల్లాలో నిర్వహించబడే ఉత్సవాలు, ర్యాలీల దృష్ట్యా శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పి జి. జానకి నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు.

ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. . పోలీసులు సూచించిన మార్గాల్లోనే ర్యాలీ నిర్వహించాలి. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా సమయపాలన పాటించాలి. ప్రధాన రహదారులను దిగ్బంధం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. డీజేలు, అధిక శబ్ద పరికరాలు ఉపయోగించరాదు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

అశాంతి లేదా ఉద్రిక్తతలకు దారితీసే నినాదాలు, ప్రవర్తన చేయరాదు. ర్యాలీ భద్రత కోసం నిర్వాహకులు స్వచ్ఛంద సేవకులను నియమించాలి. మహిళలు, పిల్లలు, వృద్ధులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి. ర్యాలీలో పాల్గొనే వాహనాలు నియంత్రిత వేగంతో నడపాలి. ప్రజా ఆస్తులకు నష్టం కలిగితే నిర్వాహకులపై బాధ్యత ఉంటుంది. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. మద్యం సేవించి ర్యాలీలో పాల్గొనడం పూర్తిగా నిషేధం. అత్యవసర వాహనాల రాకపోకలకు మార్గం ఖాళీగా ఉంచాలి. పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలి.6. అనుమతి నిబంధనలు ఉల్లంఘించినా, ట్రాఫిక్కు అంతరాయం కలిగించినా చట్టరీత్యా చర్యలు వుంటాయని అన్నారు.

డీజేలు లేదా నిషేధిత శబ్ద పరికరాలు ఉపయోగించినట్లయితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. చట్టవ్యతిరేక చర్యలు, శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యక్రమాలపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. పోలీసుల ఆదేశాలను పాటించని నిర్వాహకులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి. శాంతియుత వాతావరణం కాపాడేందుకు నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలి. శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని హెచ్చరించారు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పత్తి

కరీంనగర్ జిల్లా కేంద్రనీ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదానీను గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి మాట్లాడుతూ. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదానీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్ ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేనీ శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి ఎర్రవెళ్ళి రవీందర్ సిపిఎం పార్టీ ప్రతినిధి డి.నరేష్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## దాడి వాళ్లది..కేసులు మాపైన బాల్క సుమన్

మంచిర్యాల చెన్నూరులో 18 వార్డులకు మీకు 11 వార్డులు వస్తే మేము దాంట్లో వేలు పెట్టలేదు.. అదే క్యాతనపల్లిలో 22 వార్డులకు మాకు 14 వస్తే, మీరెందుకు ప్రజా తీర్పును హత్య చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు. స్వయంగా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మార్వో లు మా అభ్యర్థులకు ఫోన్ చేసి మీ ఇండ్లు కూల్చేస్తానని బెదిరిస్తున్నారని అన్నారు.

రాళ్ళు కాంగ్రెస్ వాళ్ళు విసిరితే, పోలీసులు మా మీద లాఠీచార్జ్ చేసి.. మళ్లీ కేసులు కూడా మా మీదే పెట్టారు. మా కార్లు ధ్వంసం అయితే టీవీలో ఏమో వివేక్ కార్లు ధ్వంసం చేశారని చూపిస్తున్నారు. దాడి వాళ్ళు చేస్తే కేసులు మా మీద పెడతారా? నిజంగా పోలీస్ వాళ్లకు దమ్ముంటే, చిత్తశుద్ధి ఉంటే వీడియో ఫుటేజ్ చూడాలి కదా అని అన్నారు.వివేక్ వెంకటస్వామికి ఊడిగం చేస్తూ.. సిగ్గులేని, దద్దమ్మల లాగా పోలీసులు మా మీద కేసులు పెట్టారని ఆరోపించారు.

## మర్డర్, ఆత్యాచారం జరగలేదు ప్రత్యూష కేసులో సుప్రీం కోర్టు



న్యూఢిల్లీప్రత్యూష మృతి కేసులో సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీలో కీలక అంశాలు వెల్లడించింది. 60 పేజీల సుప్రీంకోర్టు తీర్పు కాపీలో 12 కీలక అంశాలను వెల్లడించింది.

ఈ కేసులో నిందితుడు సిద్ధార్థ్ రెడ్డి కి పురుగులు ముందు ప్రాణాంతకం అని తెలిసినా కొనుగోలు చేశాడు. ఇద్దరు సేవించి నటి ప్రత్యుష ను పురిగొల్పాడు , సిద్ధార్థ్ రెడ్డి దోషిత్వం పూర్తిగా రుజవైందని సుప్రీం కోర్ట్ పేర్కొంది. . ప్రత్యూషను గొంతు నిలిమి హత్య చేశారని వాదనకు ఆధారాలు లేవని తేల్చింది. కోర్టుకు సబ్మిట్ చేసిన మెడికల్ రిపోర్టులు సాక్షులు వాంగ్మూలాలు ప్రకారం ఆమె విషం తీసుకుని చనిపోయినట్లు గుర్తించింది. నిందితుడు సిద్ధార్థ రెడ్డి నటి ప్రత్యూష పై లైంగిక దాడి చేసినట్లు ఆరోపణలు రుజువు కాలేదు. కేసు విచారణ చాలాకాలం జరిగిన తర్వాత ప్రత్యూష పై మర్డర్ , అత్యాచారం జరిగిందనే ఆరోపణలు పరిగణలోకి తీసుకోవడం కష్ట సాధ్యం అని అభిప్రాయపడింది.

. ఈ కేసులో అత్యంత కీలకమైన పోస్ట్ మార్టం రిపోర్ట్ పై అభ్యంతరం చెప్పిన సుప్రీంకోర్టు, డాక్టర్ మునిస్వామి సమర్పించిన రిపోర్టు అన్ ప్రొఫెషనల్ గా ఉందని సుప్రీంకోర్టు వ్యాఖ్యనించింది.

ఈ కేసులో నివేదికను సమర్పించక ముందే, అసంపూర్తి సమాచారాన్ని బయట పెట్టడం వల్ల కేసు దారిమల్లింది దాని పర్యావసనాలు తీవ్రంగా ఉన్నాయని అభిప్రాయపడింది.

. ఈ కేసులో కీలక సాక్షి నంబర్ 34 వాంగ్మూలం విశ్వసనీయంగా ఉందని, అది తీర్పులో కీలకపాత్ర పోషించిందని ధర్మాసనం పేర్కోంది. పరిస్థితుల ప్రభావం సాక్ష్యాలు స్పష్టంగా నిందితుడికి వ్యతిరేకంగా ఉన్నాయి. . కుల్ డ్రింక్ లో ఏదో కలిపామని, అది ప్రమాదవశాత్తు జరిగిందన్న డిఫెన్స్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. ఆత్మహత్య చేసుకోవడానికి ఉపయో గించిన 'నొవాక్రాన్'అనే పురుగుల మందును సిద్ధార్ద్ రెడ్డీ కొనుగోలు చేశాడన్న విషయం రుజువైంది. ఇది ఆత్మహత్యకు ప్రేరేపించడమే. చెల్లూరు కేసులో ఇచ్చిన తీర్పును ఈ కేసులో అన్వయించుకోలేమని స్పష్టం చేసింది. ఇది అత్యంత కీలకమైన అంశం.. ఇద్దరు వ్యక్తులు పరస్పర అంగీకారంతో ఆత్మ హత్య చేసుకోవాలని నిర్ణయిందుకున్నప్పుడు.అందులో ఒకరు చనిపోయి, మరొకదు బతికితే చట్ట ప్రకారం బతికున్న వ్యక్తి ఆ మరణానికి బాధ్యుడవుతాడు. ఈ చట్టపరమైన అంశం ఆధారంగానే సిద్ధార్ద్ రెడ్డిని దోషిగా కోర్టు నిర్ధారించింది.

## హెల్మెట్ వినియోగంపై అవగాహన ?

## "అలైవ్ అరైవ్" కార్యక్రమం విజయవంతం

### రోడ్డు భద్రత కోసం అడ్డాకల్ టోల్ ప్లాజా వద్ద అడ్డకల్ పోలీసుల చొరవతో 100 హెల్మెట్ల ఉచిత పంపిణీ



మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని జాతీయ రహదారి?44 పై రోడ్డు భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా చేపట్టిన "అలైవ్ అరైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం అడ్డాకల్ టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అడ్డాకల్ పోలీసుల ఆధ్వర్యంలో, వెస్టన్ ఆంధ్ర టోల్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి, భద్రతా చర్యల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేని వాహనదారులకు 100 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో అడ్డాకల్ ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది, అడ్డాకల్ టోల్ ప్లాజా ప్రతినిధి రఘునందన్, వెస్టన్ ఆంధ్ర టోల్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలను పగడ్బందీ గా నిర్వహించాలి.

రాయచోటి, ఫిబ్రవరి 18: )ఇంటర్ మీడియట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు అధికారులను ఆదేశించారు.ఈ నెల 23 నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలపై వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత శాఖల అధికారులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థి దశలో ఇంటర్ మీడియట్ ఎంతో కీలకమని, పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు, తప్పిదాలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన కోరారు. ఇంటర్ పరీక్షలు ఈనెల 23 నుంచి ప్రారంభమై 24 మార్చి వరకు జరుగుతాయని డిఆర్ఓ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 నుంచి 12 గంటలు వరకు జరుగుతాయని చెప్పారు. మొదటి సంవత్సర పరీక్షలకు 14,607 మంది, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 13,328 మంది బ్యాక్ లాగ్ 615 మంది మొత్తం 28,550 మంది హాజరవుతారని చెప్పారు. మొత్తం 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం ఎనిమిది గంటలకల్లా చేరుకొని విధంగా చూడాలని, పరీక్ష సమయం తొమ్మిది గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లో అనుమతించబడదని, అలాగే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పరీక్ష కేంద్రంలో అనుమతించారని తెలిపారు. ప్రతి ఒక్క పరీక్షా కేంద్రం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల్లో ఏదైనా సమస్య వస్తే వెంటనే తెలియజేయుటకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ నెంబర్ 9866112750 కు తెలియజేయవచ్చునని తెలిపారు.పరీక్షా కేంద్రాలవద్ద 163 సెక్షన్ విధించాలని, జెరాక్స్ షాపులను మూసివేయాలని చెప్పారు.విద్యార్థులు ఇబ్బంది పడకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు లాంటి మౌలిక వసతులను కల్పించాలని, పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేందుకు వీలుగా ఆర్టిసి బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, పారిశుధ్యం, త్రాగునీటి వసతుల కల్పనను పంచాయితీశాఖ, మున్సిపాల్టీలు పర్యవేక్షించాలని సూచించారు. కేంద్రాలవద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రంవద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ కేంద్రంవద్దా సిట్టింగ్ స్క్వాడ్ తోపాటు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ మీడియట్ పరీక్షలకు సంబంధించిన విద్య, పోలీస్, రవాణా, విద్యుత్తు, వైద్య,పోస్టల్, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్ తదితర శాఖలు సమన్వయంతో కలిసి పని చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి రవి, డీఈవో సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ ఏఈ ఉత్తన్న, మున్సిపల్ శాఖ డి వై ఈఈ పి శ్రావణి,డిపిఎమ్ఓ రమేష్ బాబు, ఆర్టీసీ డిఎం ఎం. వి. ఆర్. రెడ్డి, ఇన్స్పెక్టర్ రామాంజనేయులు, పోస్టల్ అధికారిని నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ తన విధానాలను మార్చుకుంటారని ఆశ

## కొడుకు,అల్లుడు ని చక్కదిద్దుకోవాలి

## మేడిపల్లి సత్యం,ఎంఎల్ ఏ చొప్పదండి

హైదరాబాద్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురు ఆరోగ్యాలతో వందేళ్ల జీవించాలని కోరుకుంటున్నాను. ఈ పుట్టిన రోజు నుంచైనా కేసీఆర్ తన విధానాలను మార్చుకుంటారని ఆశిస్తున్నానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.తన కొడుకు,అల్లుడు ని చక్కదిద్దుకోవాలి. మునిసిపల్ ఎన్నికల పలితాలు చూసైనా కేసీఆర్ సరిదిద్దుకోవాలి. మున్సిపాలిటీ లలో దాదాపు 90 శాతం గెలుచుకున్నాం. కార్పొరేషన్ లలో కరీంనగర్ మినహా అన్ని చోట్ల గెలిచాం. నగర, పట్టణ ప్రజలు కాంగ్రెస్ తో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ పైన అపోహలను తొలగిపోయాయి.

కేటీఆర్,హరీష్ రావు పనిగట్టుకుని ఇంత కాలం చేసిన ప్రచారాన్ని ప్రజలు మరో సారి తిప్పికొట్టారని అన్నారు.

ఇక ముందు కేటీఆర్,హరీష్ రావు ఏ మొహం పెట్టుకొని ప్రజల్లో తిరుగుతారు. ప్రజలు చిత్కరించినా సిగ్గు లేకుండా ఇంకా మాట్లాడుతున్నారు. కేటీఆర్ ఇక ముందు నోరు మూసుకోవాలి. దౌర్జన్యం చేశారంటూ కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. మాకు ఆ అవసరం లేదు..ప్రజలు మా వెంట ఉన్నారు. తొర్రూరు,జనగాం లో టాస్ లో కూడా అదృష్టం కాంగ్రెస్ నే వరించింది. దేవుడు కూడా మా వెంటే ఉన్నాడు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు ప్రజలు పట్టం కట్టారు. ప్రజలు మా సీఎం వెంట ఉన్నారు. సింహం సింగిల్ గా వచ్చినట్లు మా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో పార్టీ ని గెలిపించారు. దేశం లోనే ఉత్తమ ముఖ్యమంత్రి గా మా సీఎం పేరు తెచ్చుకుంటున్నారు.

కేటీఆర్,హరీష్ రావు రాజకీయ మరగుజ్జు లా మారుతున్నారు. వాళ్ల మాటలను తెలంగాణ ప్రజలు పట్టించుకోవడం లేదని అన్నారు.

## తలసాని ట్రస్ట్ ద్వారా ఉచిత పాఠ్య పుస్తకాలు

సికింద్రాబాద్ మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మరోసారి తన ఉదారత్వాన్ని చాటుకున్నారు. బేగంపేట లోని బ్రాహ్మణ వాడిలో గల శ్రీ స్వామి రామానంద తీర్థ మెమోరియల్ లో చదువుతున్న విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని పాఠ్యపుస్తకాలను ప్రతి సంవత్సరం తలసాని ట్రస్ట్ ద్వారా అందజేస్తామని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. బుధవారం శ్రీ స్వామి రామానంద తీర్థ మెమోరియల్ లో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్సీ సురభి వాణిదేవి తో కలిసి ప్రారంభించారు. ముందుగా ఖం నర్సింహా రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల ప్రదర్శనలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ స్వామి రామానంద తీర్థ శిష్యులు, భారతరత్న మాజీ ప్రధాని ఖం నర్సింహా రావు గారి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ ట్రస్ట్ ద్వారా అనేకమంది పేద విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ అనేకమందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. ఖం నర్సింహా రావు గారి మరణానంతరం ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి తండ్రి ఆశయాలు, లక్ష్య సాధన కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. పేద విద్యార్థులకు ఎంతగానో సేవలు అందిస్తున్న శ్రీ స్వామి రామానంద తీర్థ మెమోరియల్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రకటించారు. ప్రస్తుతం నర్సరీ నుండి 7 వ తరగతి వరకు ఉన్న మెమోరియల్ ను 10 వ తరగతి వరకు అప్ గ్రేడ్ కు కృషి చేస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు అవసరమైన క్రీడాసామాగ్రి, ఫర్నిచర్ ను కూడా తలసాని ట్రస్ట్ ద్వారా అందజేస్తామని ప్రకటించారు.

### ఎంపీ దిష్టిబొమ్మ దహనం

సిద్దిపేట వంటిమామిడిలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు దిష్టి బొమ్మను నీలం మధు వర్గీయులు దహనం చేసరు. ఇస్నాపూర్ మున్సిపల్ పీఠం నీలం కవితకు దక్కకపోవడంపై బీసీ, నీలం వర్గీయులు ఆందోళనకు దిగారు. ఎక్స ఆఫిషియన్ ఓటు రఘునందన్ రావు బీసీలకు మోసం చేశాడంటూ నినాదాలతో హోరెత్తించారు. చారు. బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించిన రఘునందన్ ను బీజేపీ నుండి సస్పెండ్ చేయాలని నేతల డిమాండ్ చేశారు.

## మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు



కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోఎఫ్ పి ఎస్ టిపెద్దపల్లిల్ల వారి ఆధ్వర్యం లతి 8.9 వ తరగతుల విద్యార్థులకు మండల స్థాయి ఫిజకల్ సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ టెస్టులో కమాన్ పూర్, జూలపల్లి మరియు రొంపికుంట ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా జి. రిషిక్ సాయి జిల్లా పరిషత్ పాఠశాల జూలపల్లి అనే విదార్థి మొదటి స్థానం లో కె. రుచిత జిల్లా పరిష త్ పాఠశాల కమాన్ పూర్ అనే విద్యార్థి ద్వితీయ స్థానం లో నిలిచారు. మొదటి, ద్వితీయ స్థానం సాధించిన ఇద్దరు విద్యార్థులు ఈనెల 23-నాడు పెద్దపల్లి బాలికల ఉన్నత పాఠశాల లో జరిగే జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ ఊలెంట్ టెస్టు లో పాల్గొంటారు. మొదటి, ద్వితీయ స్థానం సాధించిన ' విద్యార్థులను మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ అభినందిస్తూ జిల్లా స్థాయిలో కూడ మంచి ప్రతిభను కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో .. ఫిజకల్ సైన్స్?న ఉపాధ్యాయులు శ్రీ జి రాజేశ్వర్ రావు, పి. సతీష్, ఎం. శ్రీనివాస్ రెడ్డి పాయ ఎం శ్రీనివాస్ మరియు కె శ్రీనివాసు పాల్గొన్నారు.

## 22న నిర్వహించే గురుకులాల ప్రవేశ పరీక్ష ను సద్వినియోగం చేసుకోవాలి

### -పెద్దపెల్లి జిల్లా గురుకులాల సమన్వయ అధికారి శ్రీనాథ్

మంథని ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న తెలంగాణ గురుకులాల ప్రవేశ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపెల్లి జిల్లా గురుకులాల సమన్వయ అధికారి శ్రీనాథ్ బుధవారం పేర్కొన్నారు. ఉమ్మడి గురుకులాలు రాష్ట్రవ్యాప్తంగా ఐదవ తరగతి ఉమ్మడి పరీక్ష, 6, 7, 8, 9 తరగతుల మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్షను ఈనెల 22 న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నదన్నారు. పెద్దపెల్లి జిల్లాలో మొత్తం 8 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, ఐదో తరగతి పరీక్ష కేంద్రాలు జిల్లాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలికలు) మల్లాపూర్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల (బాలికలు) నంది మేడారం, మహాత్మ జ్యోతిరావు బాపులే సుల్తానాబాద్ (భూపతిపూర్), ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష కేంద్రాలు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల (బాలురు) మంథని, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలికలు) రామగుండం, ఏడవ తరగతి ప్రవేశ పరీక్ష కేంద్రాలు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలికలు) గర్రెపల్లి, మహాత్మ జ్యోతిరావు పూలే (రంగంపల్లి) పెద్దపల్లి, ఎనిమిదో తరగతి ప్రవేశ పరీక్ష కేంద్రాలు మహాత్మ జ్యోతిరావు పూలే సప్తగిరి కాలనీ (గోదావరిఖని), 9వ తరగతి ప్రవేశ పరీక్ష కేంద్రాలు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల (బాలికలు) గర్రెపల్లి ఆయా కేంద్రాలలో ప్రవేశ పరీక్షలు నిర్వహించబడతాయని దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. పరీక్ష కేంద్రానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఉదయం 10 గంటల్లోపు చేరుకోవాలని ఆయన వివరించారు. పరీక్ష కేంద్రానికి వచ్చేటప్పుడు అభ్యర్థులు తమ వెంట ప్రవేశ పరీక్ష హాల్ టికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో, బ్లూ/బ్లాక్ బాయిల్ పాయింట్ పెన్, పరీక్ష ప్యాడ్, వాటర్ బాటిల్ తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని ఆయన సూచించారు. ఎలక్ట్రికల్ వస్తువులు, డిజిటల్ వాచీలు, వంటివి అభ్యర్థుల వెంట అనుమతించబడవని గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు.

## బెల్టుషాపులను అరికట్టాలి, ప్రజారోగ్యాలను కాపాడాలి

**ప్రతి వైన్ దుకాణాలలో అన్ని రకాల బ్రాండ్లను అందుబాటులో ఉంచాలి**

**స్థానికులు వ్యతిరేకరించిన చోట బెల్ట్ షాపులు పెట్టొద్దు**

**సిండికేట్ దోపిడీని అరికట్టి, ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు జరపాలి**

**ఎక్సైజ్ సూపరిండెంట్ కు వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నె బాబురావు**

భద్రాద్రి కొత్తగూడెం అశ్వాపురం: మండలంలో విచ్చలవిడిగా వెలుస్తున్న బెల్టుషాపులు అరికట్టాలని, సిండికేట్ దోపిడీని నివారించాలని, ఎమ్మార్పీ ధరలకే మద్య విక్రయాలను జరపాలని, సామాజిక సేవకులు కర్నె బాబురావు అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషనరీ సూపరిండెంట్ జానయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ, అశ్వాపురం మండల కేంద్రంలో వైన్ షాప్ నిర్వాహ కులు ప్రత్యక్షంగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ఈ షాపులు జనావాసాల మధ్య స్కూళ్లు దేవాలయాలకు దగ్గర్లో జన సమర్థం ఉన్న ప్రాంతాల్లో పెడుతున్నారని తెలిపారు. పలు ప్రాంతాల్లో మహిళలు, స్థానిక ప్రజలు వీటిని ప్రతిఘటిస్తున్నారన్నారు. కొత్తగా షాపులు పొందిన వైన్ షాప్ నిర్వాహకులు అడ్డగోలు లాభార్జన కోసం ఇప్పటికే ఇబ్బడి ముబ్బ డిగా అనధికారికంగా బెల్టుషా పులతో ఒప్పందాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. బెల్టుషాపుల వల్ల మద్యం వినియోగం పెరగడమే కాకుండా నియం త్రణలేని మద్యం అమ్మకాలు సాగుతాయ ని తెలిపారు. జనం అప్పుల పాలవుతున్నారని, మహిళలు వేధింపులకు గురవుతారని, అల్లరి మూకలు పెట్రేగిపోతాయని, అందువల్ల బెల్టుషాపులను ఎక్కడి కక్కడ కట్టడి చేయాలన్నారు. మండల కేంద్రంలోని వైన్ షాపుల రూటే సపరేటు అన్న చందంగా తయారైందనీ, సమయ పాలన పాటించకుండా షాపులను నిర్వహిస్తున్నారని, నౌకరినామ నిబంధనలు కూడా పాటించడం లేదన్నారు. మూడు వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్ గా మారి. మండలంలో ఉన్న గ్రామాలను షాపునకు ఏడు గ్రామాల చొప్పున లక్కీ డ్రా రూపంలో పంచుకోవడం మండల చర్చనీయాంశంగా మారిందన్నారు. ప్రతి షాప్ లో అన్ని రకాల బ్రాండ్ల మద్యాన్ని అందుబాటులో ఉంచాలని ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి వైన్ షాపులో ఆన్లైన్ పేమెంట్ సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. బెల్ట్ షాపులను నియంత్రించాలని అందుకోసం ప్రజల ఫిర్యాదులకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి వాటిపై కఠినంగా వ్యవహరించాలని ఎక్సైజ్ సూపరిండెంట్ కు వివరించారు. తాను చేసిన విజ్ఞప్తి పట్ల ఎక్సైజ్ అధికారు లు సానుకూలంగా స్పందించారని త్వరలోనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చి నట్లు ఆయన మీడియాకు తెలిపారు.

## హైకోర్టులో ఆకుల యాదగిరిని ప్రవేశపెట్టిన పోలీసులు

హైదరాబాద్ ఇబ్రహీంపట్నం 19వ కౌన్సిలర్ ఆకుల యాదగిరి ని పోలీసులు హైకోర్టు లో హాజరు పరచారు. అయన కుటుంబ సభ్యులు ఆకుల యాదగిరి కనిపించడం లేదని హిబియస్ కార్పస్ వేసిన విషయం తెలిసిందే. యాదగిరిని హైకోర్టు ముందు హాజరు పరచాలని రెండు రోజులు క్రితం న్యాయస్థానం ఆదేశించింది. మరోవైపు క్యాంపు పేరుతో తన భర్తను కిడ్నాప్ చేశారని ఆకుల యాదగిరి భార్య వసంత పిర్యాదు చేసారు. మిస్సింగ్ పై పోలీసులు కేసు నమోదు చేసారు. ఇబ్రహీంపట్నం బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అతని తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పై ఆకుల యాదగిరి భార్య అనుమానాలు వ్యక్తం చేసింది.

## పారిపోయాడు..శవపై దొరికాడు

మదనపల్లి నిన్న జరిగిన ఘటన సమయంలో చనిపోయిన కులవర్ధన్ ను ప్రజలు చంపేందుకు ప్రయత్నించగా అతన్ని కాపాడామని జిల్లా ఎస్పీ ధీరజ్ అన్నారు.

ఆ సమయంలో రక్షక వాహనంలో అతని తరలించగా హైవేలో ప్రజలు ఆందోళన చేస్తున్నారు. అప్పుడు రక్షక వాహనం నిలిపించగా అక్కడినుంచి నిందితుడు తప్పించుకున్నాడు. ఆ సమయంలో హోంగార్డ్ ఒకడే అతనికి కాపలాగా ఉన్నాడు. రెండు బృందాలతో అతని కోసం గాలిస్తుండగా ఈరోజు ఉదయం గుర్తు తెలియని మృతదేహం అంగళ్లు సమీపంలోని చెరువులో ఉందని సమాచారం అందింది. ఈ వివరాలు సేకరించగా మృతుడు కులవర్ధన్ గా నిర్ధారించాం. బంధువుల సమక్షంలో పోస్టుమార్టం పూర్తి చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఐ ట్రిపుల్ సి పనుల పురోగతిపై సమీక్షించిన స్మార్ట్ సిటీ ఎం.డి. ఎన్.మౌర్య



తిరుపతి నగరంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై స్మార్ట్ సిటీ ఎం.డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజినీరింగ్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. అధికారులు సమన్వయం చేసుకుని పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల అనుసంధానం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, డి.ఈ.రాజు, ఎన్ఈసి సంస్థ జనరల్ మేనేజర్ అనురాగ్ సక్సెనా, కెల్ట్రాన్ సంస్థ ప్రతినిధులు సతీష్ కుమార్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయికి వ్యవసాయ సాంకేతికలు చేరాలి

**ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయంలో రైతులకు ఉపయోగపడే సాంకేతికతలు పరిశీలించిన ఎంపీ గురుమూర్తి**



తిరుపతి ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంను తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న వివిధ వ్యవసాయ పరిశోధనలు, కొత్త సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి, రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలపై అధికారులు మరియు శాస్త్రవేత్తలు ఎంపీకి సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా ఆర్గానిక్ ఫార్మింగ్‌కు ఉపయోగపడే బయో పెస్టిసైడ్స్ అభివృద్ధి, వాటి తయారీ విధానం, పంటలపై వాటి ప్రభావం, ఖర్చు తగ్గింపు మరియు పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర గురించి విశదీకరించారు. రసాయన ఎరువులు, కీటకనాశక మందుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను తగ్గించడంలో ఈ బయో పెస్టిసైడ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. సహజసిద్ధమైన సూక్ష్మజీవులు మరియు వృక్షసారం ఆధారంగా తయారయ్యే ఈ ఉత్పత్తులు మట్టిసారాన్ని కాపాడుతూ, రైతులకు ఆరోగ్యకరమైన మరియు నిలకడైన వ్యవసాయ పద్ధతిని అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి కోసం పరిశోధనా సంస్థలు అభివృద్ధి చేస్తున్న సాంకేతికతలను గ్రామస్థాయికి చేరవేయడం అత్యంత అవసరమని అన్నారు. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, బయో పెస్టిసైడ్స్ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వం మరియు విశ్వవిద్యాలయం సమన్వయంతో రైతులకు మద్దతు అందిస్తే ఆర్గానిక్ వ్యవసాయం విస్తృతంగా ప్రాచుర్యం పొందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## బీఆర్ఎస్ హయంలో అధికార దుర్వినియోగం లోకాయుక్తకు పిర్యాదు

హైదరాబాద్ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ హైకోర్టు న్యాయవాది ఇమ్మినేని రామారావు రాష్ట్ర లోకాయుక్త లో ఫిర్యాదు చేశారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ పై విచారణ చేపట్టాలని న్యాయవాది రామారావు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో హెచ్.ఎం. డి.ఏ మాజీ కమిషనర్ గా పని చేసిన సమయంలో పుప్పాల్ గూడ లోని కాందిశీకుల భూముల్లో 27 ఎకరాలను అక్రమంగా చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి కట్టబెట్టారని రామారావు తెలిపారు. మాజీ ఎంపీకి చెందిన వెస్టర్న్ విండ్సర్ అనే సంస్థ నిర్మాణాలు చేపట్టిందని , ఈ భూబదలాయింపులో వేల కోట్లు అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టిన దోషులను కఠినంగా శిక్షించాలని లోకాయుక్త న్యాయస్థానాన్ని కోరినట్లు రామారావు తెలిపారు. ఈ ఫిర్యాదుపై ఏప్రిల్ 16 లోపు నివేదిక సమర్పించాలని రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శిని లోకాయుక్త ఆదేశించినట్లు రామారావు తెలిపారు.

## ఏబీవీపీ ఇంటర్ బోర్డు ముట్టడి ఉద్రిక్తత

హైదరాబాద్ నాంపల్లి ఇంటర్ బోర్డు కార్యాలయం ముందు ఏబీవీపీ ఆందోళనకు దిగింది. ఇంటర్ బోర్డు కార్యాలయం గేటు ముందు ఏబీవీపీ నాయకులు బైఠాయించారు. 300 మంది ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను ఎన్రోల్మెంట్ చేయకుండా వారి జీవితాలతో ఇంటర్ బోర్డ్ చెలగాటం అడుతుందని ఏబీవీపీ నాయకుడు పృద్వి ఆరోపించారు. అనుకోని కారణాలతో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఒక కాలేజీలో చదివి , సెకండ్ ఇయర్ మరో కాలేజీలో చేరిన విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాల నిర్లక్ష్యం వల్ల 300 మంది విద్యార్థులు ఎగ్జామ్ రాయలేకపోతున్నారు. నిర్లక్ష్యం వహించిన కాలేజీలపై చర్యలు తీసుకోవాలి. 300 మంది విద్యార్థులకు హాల్ టికెట్లు ఇచ్చి , ఎగ్జామ్ కు అనుమతించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఇంటర్ బోర్డు కార్యాలయం గేటు ఎక్కి లోపలికి వెళ్లేందుకు ఏబీవీపీ నాయకులు ప్రయత్నించారు. వారిని అడ్డుకున్న పోలీసులతో అందోళనకారులు వాగ్వాదానికి దిగారు.

## కంటోన్మెంట్ ను వెంటనే మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలి

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డును వెంటనే మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి, సాధారణ బోర్డు మీటింగ్ ను, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బహిష్కరించారు. కంటోన్మెంట్ ప్రాంత ప్రజల హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ గత 6 ఏళ్ళుగా ఎన్నికలు నిర్వహించకుండా, నామినేటెడ్ వ్యవస్థతో బిజెపి పార్టీ రాచరిక పాలన నడిపిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మీడియాతో మాట్లాడుతూ... కంటోన్మెంట్ మెర్జర్ మూవ్మెంట్ నినాదంతో కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం ఇటీవల 8 రోజుల రిలే నిరహార దీక్షను చేశానని, ఆ రిలే నిరహార దీక్షకు ప్రజలు పెద్ద ఎత్తున తమ మద్దతును అందించారని, రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ మెర్జర్ మూవ్ మెంట్ వివిధ రూపాల్లో కొనసాగుతుందని పేర్కొన్నారు.

## యశోద హాస్పిటల్ లో పి ఎ డి వచ్చిన వారికి అడ్వాన్స్ టెక్నాలజీతో వైద్యం




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజాబలం)** ఖమ్మం యశోద హాస్పిటల్ లో జరిగిన సమావేశంలో ఎంబిబిఎస్ ఎంఎస్ ( జనరల్ సర్జరీ ) డి ఎన్ బి (వసక్యూలర్ సర్జరీ ) కన్సల్టెంట్ వసక్యూలర్ ఌ ఎందువాసక్యూలర్ సర్జన్ ఫుట్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీ కాంత్ రాజు మాట్లాడుతూ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ నందు పిఏడి సమస్య వచ్చిన వారికి అడ్వాన్స్ టెక్నాలజీ ప్రొసీజర్ తో అత్యాధునిక సదుపాయాలతో అతి తక్కువ ఖర్చుతో ఓల్డ్ క్లాస్ స్థాయిలో ఎండోవ్యాస్కర్ టెక్నిక్ ద్వారా వైద్యం అందిస్తున్నాం అన్నారు . ఈ ప్రొసీజర్ ను నిడిల్ పంచర్ ద్వారా జస్ట్ వైర్లు పాస్ చేస్తారు ఎక్కడ కూడా ఒక్క కోత కూడా కనబడదు ఎటువంటి మత్తుమందు ఇవ్వకుండా పేషంట్ స్పృహలో ఉన్నప్పుడే చేస్తారన్నారు . ఆ తర్వాతకి యధా విధంగా అన్ని పనులు చేసుకోవచ్చు అని తెలిపారు . కాళ్లకు సంబంధించిన ఫిజికల్ యాక్టివిటీ వ్యాయామం చేయడం , దుమ్మపానం , మద్యపానాలకు దూరంగా ఉండటం వల్ల ఆపరేషన్ ద్వారా వచ్చే ఫలితాన్ని ఎక్కువకాలం అనుభవించగలరని పేర్కొన్నారు . యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఉండటం వల్ల ఇప్పటివరకు ప్రతి నెల సుమారు 100 నుంచి 150 మంది పేషెంట్లను రికవరీ చేసి పంపిస్తున్నామన్నారు . ప్రతి ముగ్గురిలో ఒకరికి షుగరు కంపల్సరిగా ఉంటుందని షుగర్ ఉండే వంద మందిలో 30 మందికి పెరిఫెరల్ అరటీరియల్ డిసైజ్ (పిఏడి) సమస్య ఉంటుందన్నారు . ఈ సమస్య వచ్చిన వారిలో మూడు రకాల సింటమ్స్ చూపిస్తుంది . ఫస్ట్ ది నడిచేటప్పుడు పిక్కలు బాగా పట్టుకుని భరించరని నొప్పితో ఏటువంటి పని చేసుకోలేరు , రెండవది పాదాలలో భరించరాన్ని నొప్పుతో నిద్ర పట్టక మనిషి ఆత్మహత్య చేసుకోవాలనే స్థితిలో ఉంటాడు , మూడవది మానని గాయాలు కాళ్లలో అవడం , కాళ్లలో ఒక భాగం నల్లగా మారడం , కుళ్ళిపోవడం , దుర్వాసన రావడం వంటి లక్షణాలు ఉంటాయి . అలా ఉన్నప్పుడు వెంటనే వాస్కులర్ సర్జన్ డాక్టర్ ను కలిసి సలహా సూచనలు తీసుకోవాలన్నారు . వ్యాధి లక్షణాలను పరిగణనలోకి తీసుకుని అవసరాన్ని బట్టి డాప్లర్ టెస్ట్ , సిటీ యాంజియోగ్రామ్ టెస్టు లు చేపించుకోవడం ద్వారా వ్యాధి తీవ్రత బయటపడుతుందన్నారు ఈ వ్యాధిని సీరియస్గా తీసుకుని వీళ్ళెంతవరకు చికిత్స చేయించుకోవాలని సూచించారు . ఒకేసారి రెండు కాళ్ళకు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు . ఇది ఎక్కువగా తంబాకు , సిగరెటు , మద్యపానం తీసుకునే వారికి మరియు ఉబకాయం ఉన్న వారికి ఈ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి అన్నారు . ఇది వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది లేదా కాళ్లు గాని వేలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు . దీనిని లెగ్ ఎటాక్ అంటారని పేర్కొన్నారు . హార్ట్ బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ ఎలా వేస్తామో అదేవిధంగా కాళ్లలో బ్లాక్ అయినా రక్తనాళాలకు బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ వేస్తారన్నారు . దాన్ని గుర్తించి తగిన వైద్యం అందించి కాళ్లలో తగిన రక్త సరఫరా పెంచడం ద్వారా వారి యొక్క ప్రాణాలు , కాళ్లు , వేళ్ళు కాపాడుకోగలుగుతాం . ఎక్కువ శాతం షుగర్ పేషెంట్ కు కాళ్లకు ఒకచోట పుండు అయి దాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ సమస్యలు ఏర్పడుతుందన్నారు . ఎవరైనా హాట్ కు ఇంపార్టెంట్ ఇస్తారు గానీ కాళ్లకు ఇవ్వలేకపోతున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హై టెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ డి బాలరాజు టీం లీడర్ కే మహేష్ తదితరులు పాల్గొన్నారు




## ఆకాశంలో నెలవంక దర్శనం.. రేపటి నుంచే రంజాన్ ఈనెల 19వ తారీఖు నుంచి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** సౌదీ అరేబియాలో నెలవంక కనిపించినట్లు మతపెద్దలు తెలిపారు,అయితే రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కాబోతోంది, గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైంది , అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం, మరోవైపు రంజాన్ నేపథ్యంలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగుల పనివేళల్లో వెసులుబాటును ప్రభుత్వాలు కల్పించిన విషయం తెలిసిందే, ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత పవిత్ర పండుగగా భావించే రంజాన్ మాసం రేపటి నుంచి ప్రారంభం కానుంది, పవిత్ర మక్కా మసీదు,నెలకున్న సౌదీఅరేబియాలోనెలవంక దర్శనం ఇవ్వడంతో,రేపటి నుంచి అధికారికంగా రంజాన్,మాసం ప్రారంభం అవుతుందని ప్రకటించారు అలాగే సౌదీ సుప్రీం కోర్టు కూడా రంజాన్ ప్రారంభాన్ని ధృవీకరించింది, భారత్ లో సౌదీ ప్రకటనను అనుసరిస్తారు, కాబట్టి ఇక్కడ కూడా రంజాన్ మాసం ప్రారంభం అయినట్టుగా భావించవచ్చు,ఇక రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు,మరోవైపు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యం కల్పిస్తూ, ఉత్తర్వులు జారీ చేసింది. ఉపవాసాలు పాటించే ఉద్యోగుల సౌకర్యార్థం సాయంత్రం 4 గంటలకే విధులు ముగించుకునేలా అనుమతి ఇచ్చింది, పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ఈ మేరకు ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించింది. తాజా నిర్ణయంతో ఈ నెల 19వ తేదీ నుంచి వచ్చే నెల 20 వరకు ముస్లిం ఉద్యోగులు తమ విధులను సాయంత్రం 4 గంటలకే ముగించుకునే అవకాశం ఉంటుంది, ఇక ప్రభుత్వ నిర్ణయంపై ముస్లిం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు......

## సదాశివపేట మున్సిపల్ లో బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, వైస్ చైర్మన్..




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సదాశివపేట/సదాశివపేట పురపాలక సంఘంలో బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ మునిపల్లి అంజమ్మ,వైస్ చైర్మన్ రేణుక బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లను నిర్మల జగ్గారెడ్డి సన్మానించారు,అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ పాలక వర్గం ఎల్లప్పుడూ ముందుడాలని సూచించారు,అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగిస్తూ పట్టణాభివృద్ధికి పాటుపడాలన్నరు,ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సత్యనారాయణ,చిరు, అరుణ్,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ కోరుట్ల బస్టాండ్ కు చెందిన వెంగళ దివ్యఏరోహిణి (32) అనే వివాహిత తన ఇంట్లో వేకువ జామున సుమారు 6 గంటల సమయంలో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలానికి చెందిన బొంగు రాజగంగు కుమార్తె దివ్యకు వేములవాడకు చెందిన దినేష్ తో సుమారు పది సంవత్సరముల క్రితం వివాహం జరిగింది. వీరికి 8 సంవత్సరాలు మరియు ఐదు సంవత్సరంలో ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత కొంతకాలంగా దివ్య తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. ఈ క్రమంలో మనస్థాపానికి గురైన ఆమె బుధవారం తెల్లవారుజామున సుమారు 6 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని తరుణంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు, మృతురాలి తల్లి రాజగంగు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అనారోగ్య సమస్యలు తట్టుకోలేకనే తన కుమార్తె ఈ అఘాయిత్యానికి ఒడిగట్టిందని తల్లి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

## భీమన్న సన్నిధిలో ప్రభుత్వ విప్ అది. తులాభారం వేసి బంగారం మొక్కు చెల్లించుకున్న భక్తులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మంటపంలో ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి స్వామి వారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డిబిలక్ష్మీ దంపతులు కుటుంబ సమేతంగా భీమేశ్వర స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలిస్తే ఎమ్మెల్యే ఎత్తుకు సమానంగా తులభారం వేసి బంగారం (బెల్లం) పంచి పెడతామని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా భీమేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎత్తు 84 కిలోల బంగారం (బెల్లం) తులాభారం వేసి భీమేశ్వరాలయ పరిసర ప్రాంతంలో భక్తులకు ఎమ్మెల్యే స్వయంగా బంగారం పంపిణీ చేశారు.

## కాంగ్రెస్ పాలనలో వేములవాడ అభివృద్ధి ఎక్కడ. బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ పట్టణంలో బిఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతిసారి వేములవాడ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులను గాడిలో పెడుతున్నామంటూ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెబుతున్నాడని, రెండున్నర ఏండ్లుగా మీరు ఏం చేశారు, ఏ అసంపూర్తి పనులు పూర్తి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాజన్న ఆలయానికి 150 కోట్లు వెచ్చించమంటున్నారు అవి ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు, భక్తులకు సమాధానం చెప్పాలని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. గుడి చెరువులో 35 ఎకరాల భూమిని సేకరించింది ఎవరు? బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. వేములవాడ పట్టణంలో వంద పడకల ఆసుపత్రి కట్టింది ఎవరు? బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ఆయన ఎద్దేవా చేశారు. గుడి చెరువు కట్ట సుందరీకరణ ఎవరు చేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదా అని అన్నారు. మిడ్ మానేరు నుండి గుడి చెరువులోకి కొత్తగా పైపులైను ఎవరు వేశారు మేము కాద అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీలో గెలిచిన వారికి వేములవాడ మున్సిపల్ లో వైస్ చైర్మన్ ఎందుకు ఇవ్వలేదని, బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన వార్డ్ కౌన్సిలర్ కు ఎందుకు ఇచ్చారని ఎమ్మెల్యేను సూటిగా ప్రశ్నించారు. వేములవాడ మున్సిపల్ లో గెలిచిన నూతన కౌన్సిలర్లు అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేసే ముందు అభివృద్ధి చేయడంపై ఎమ్మెల్యే దృష్టి సారించాలని ఆయన నొక్కి వక్కానించారు. ప్రతిసారి బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై విమర్శలు చేయడం కాదు, ముందు మీరు రెండున్నర ఏండ్లుగా కొత్తగా ఏం పని చేశారో ప్రజలకు చెప్పాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ పరిధిలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అంబటికి బెయిల్

గుంటూరు మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఊరట లభించింది. 2023లో సంక్రాంతి సంబరాల లక్కీడ్రా పేరుతో కోట్లు వసూలు చేశారన్న కేసులో అంబటికి గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో సత్తెనపల్లి పోలీసులు అంబటి కస్టడీ కోరుతూ దాఖలు చేసిన పిటీషనన్ను కోర్టు కొట్టేసింది. ఇప్పటికే సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో, పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన కేసుల్లో అంబటికి బెయిల్ లభించిన విషయం తెలిసిందే.

# సంత్ సేవాలాల్ మార్గంలో నడవాలి:జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** బంజారా జాతి ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో బుధవారం నిర్వహించిన 287వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ ఒక వర్గానికే పరిమితం కాదని, సమాజ సంస్కరణ, పర్యావరణ పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. యువత కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, సేవాలాల్ బోధించిన అహింస, సత్యం, క్రమశిక్షణను జీవితంలో ఆచరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న బంజారా భవన్ పనులు త్వరలో పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. గిరిజనుల కుల ధ్రువీకరణ పత్రాలు, అటవీ భూముల హక్కుల సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తామని చెప్పారు. జయంతి కార్యక్రమానికి మారుమూల తండాల ప్రజల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, గ్రీవెన్స్ కౌంటర్ల ద్వారా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్లోని ట్యాంక్ బండ్పై సేవాలాల్ విగ్రహం, జిల్లా కేంద్రంలో బంజారా మ్యూజియం ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, బంజారా సంస్కృతి గొప్పదని, దాన్ని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత గిరిజన ప్రజలపై ఉందని అన్నారు. ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య సేవల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కి ఐ టి డి ఏ ద్వారా చర్యలు చెప్పాడుతాం అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష ప్రజల వినతి మేరకు పట్టణంలో సేవాలాల్ చౌక్ ఏర్పాటుపై సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ తదితరులు కలిసి బంజారా నాయక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా చేసిన బంజారా మహిళల సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఎంపీ జి.నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, నేతలు జోగు రామన్న, రాథోడ్ బాపూరావ్, నరేష్ జాదవ్, అధికారులు అంబాజీ, సురేష్, పార్థసారథి, బంజారా సంఘాల ప్రతినిధులు, గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ఆత్మానందమయి అమ్మవారి దివ్య సన్నిధిలో గ్రంథావిష్కరణ మహోత్సవం

## భోగ సిద్ధర్ మహావతార్ బాబాజీ సుషుమ్న క్రియా యోగ" గ్రంథానికి ఆవిష్కరణ

## విశాఖలో ఆధ్యాత్మిక ఉత్సాహం దేశ విదేశాల నుంచి సాధకుల భారీ హాజరు



విశాఖపట్నం, ఫిబ్రవరి18 :ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువులు పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ ఆత్మానందమయి అమ్మవారి దివ్య సన్నిధిలో "భోగ సిద్ధర్ మరియు మహావతార్ బాబాజీ సుషుమ్న క్రియా యోగ" గ్రంథావిష్కరణ కార్యక్రమం విశాఖపట్నంలోని గాదిరాజు ప్యాలెస్లో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. దివ్య బాబాజీ సుషుమ్న క్రియా యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ మహోత్సవం ఘనంగా జరిగింది.దేశ విదేశాల నుండి పెద్ద సంఖ్యలో సాధకులు, భక్తులు హాజరై కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో నింపారు. ఈ సందర్భంగా పూజ్యులు ఆత్మానందమయి అమ్మవారు సుషుమ్న క్రియా యోగ సాధనకు సంబంధించిన సూక్ష్మ తత్త్వాలను విశదీకరించారు. అనంతరం అనేక మంది సాధకులకు సుషుమ్న క్రియా యోగ దీక్షను ప్రసాదించారు.సుషుమ్న క్రియా యోగ ధ్యానం ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనే శక్తిని, అంతర బలాన్ని, మానసిక ప్రశాంతతను ప్రసాదించే ప్రభావవంతమైన ఆధ్యాత్మిక సాధనగా వారు వివరించారు.మహోత్సవ ప్రధాన ఆకర్షణలు:సుషుమ్న క్రియా యోగ దీక్షమహా లింగ బిల్వార్చనసుస్వర భక్తి సంగీత, నృత్య కార్యక్రమాలుమహా లింగోద్భవ ధ్యాన కార్యక్రమంఈ వేడుకలో ప్రధాన ఘట్టంగా పూజ్యులు రచించిన గ్రంథావిష్కరణ ఘనంగా జరిగింది. పలువురు ప్రముఖులు హాజరై కార్యక్రమానికి మరింత గౌరవాన్ని చేకూర్చారు.భక్తి, ఆనందం, ఆధ్యాత్మిక పరవశతల మధ్య మహోత్సవం విజయవంతంగా ముగిసింది. ప్రవేశం అందరికీ ఉచితంగా ఉండగా, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరవేయాలనే సంకల్పాన్ని ఈ వేడుక పునరుద్ఘాటించింది.





## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 'దేయ' ఫౌండేషన్ ప్రత్యేక తరగతులు:

# జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**ఫిబ్రవరి 18, 2026 ఆదిలాబాదు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే సబ్జెక్టులపై పట్టు సాధించేలా 'దేయ లెర్నింగ్ సొల్యూషన్స్' సమన్వయంతో ప్రత్యేక ఫౌండేషన్ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దేయ లెర్నింగ్ సొల్యూషన్స్ టీమ్ ప్రతినిధులకు ఆయన అవగాహన ఒప్పందం (ఓనీజ) అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 8వ తరగతి విద్యార్థులకు గణితం, ఆంగ్ల భాషల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేక బోధన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ బోధన కార్యక్రమం 8 నెలల పాటు కొనసాగుతుందని, విద్యార్థులకు ప్రత్యక్ష, డిజిటల్ పద్ధతుల్లో తరగతులు నిర్వహిస్తారని చెప్పారు. జిల్లాలోని 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఐటీడీఏ పరిధిలోని 3 ఆశ్రమ పాఠశాలల్లో ఈ పైలట్ ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు వివరించారు. ఈ నెల 25వ తేదీన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మట్, ఇంచార్జి డీఈఓ ఎస్. రాజేశ్వర్, అకడమిక్ మానిటరింగ్ అధికారి అజయ్, దేయ సంస్థ ప్రతినిధి ప్రణవి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆదిలాబాద్ చిన్నారుల ప్రభంజనం -

# అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఆటల పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి, ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఈ నెల 17న జరిగిన ఈ పోటీల కోసం జిల్లా నుంచి 26 మంది విద్యార్థులు హైదరాబాద్‌కు వెళ్లగా, వారు పాల్గొన్న దాదాపు అన్ని విభాగాల్లోనూ సత్తా చాటారు. ఈ నెల 16వ తేదీన జిల్లా కలెక్టర్ స్వయంగా జెండా ఊపి ప్రత్యేక బస్సులో ఈ క్రీడాకారులను హైదరాబాద్‌కు పంపించిన విషయం తెలిసిందే. మన జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని కలెక్టర్ గారు ఆకాంక్షించగా, దానికి తగ్గట్టుగానే విద్యార్థులు క్రమశిక్షణతో ఆడి విజేతలుగా నిలిచారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వివిధ క్రీడా విభాగాల్లో ఆదిలాబాద్ విద్యార్థులు పట్టుదలతో పోరాడి ఏకంగా 35 బహుమతులను తమ ఖాతాలో వేసుకున్నారు. అత్యధిక పాయింట్లతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచి, జిల్లా కీర్తిని రాష్ట్ర రాజధానిలో చాటారు. ఈ విజయం పట్ల జిల్లా కలెక్టర్ ఉప్పం తిరుపతి, బోధన సిబ్బంది రాజన్న, పుష్పవాణి, అశోక్, విద్యార్థులకు అభినందనలు తెలియజేయగా, ప్రత్యేక పాఠశాలల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాలోని అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి అటవీ కమిటీ (ఆఒఅ) సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ, గిరిజన ప్రాంతాల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు అటవీ శాఖ అధికారులు సమన్వయంతో సహకరించాలని కోరారు. మెరుగైన రోడ్లు, రవాణా సౌకర్యాల ద్వారా మండల, జిల్లా కేంద్రాలకు కనెక్టివిటీ పెరిగి, అటవీ ప్రాంత ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అభివృద్ధి పనులకు అవసరమైన శాఖాపరమైన అనుమతులను వీలైనంత త్వరగా మంజూరు చేయాలని సంబంధిత అటవీ అధికారులకు సూచించారు. రవాణా, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాల విస్తరణ ద్వారా అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీఓ రత్నకళ్యాణి, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ని, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య






**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 18(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**వికారాబాద్ జిల్లా కలెక్టర్,ని మరియువికారాబాద్ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్,స్నేహా మెహ్రా, ను జిల్లాపోలీసుకార్యాలయంలోని ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ పురపాలక సంఘం నూతన చైర్ పర్సన్ గడ్డం అనన్య ఈసందర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా మాట్లాడుతూరాజకీయాలలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సమాజం కోరుకుంటున్న సందర్భంలో గడ్డం అనన్య చిన్న వయసులోనే రాజకీయ రంగంలోకి ప్రవేశించడం సంతోషకరంరాష్ట్రంలోనే అతి చి న్న వయసులోనే అనన్య వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కావడం నేటి మహిళా లోకానికి ఆదర్శమనీ అభినందించారు అదేవిధంగా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం గొప్ప వరం గా భావించాలని జిల్లా కలెక్టర్ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ అనన్య ను అభినందించారు

## పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా** :సదాశివపేట/సదాశివపేట మండలం మద్దికుంట, ఏటి గడ్డ సంఘం,తంగెడుపల్లి గ్రామాలలో బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు,ఏటిగడ్డసంఘం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు,అనంతరం మద్దికుంట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళగృహ ప్రవేశాలతో పాటు గ్రామంలోని నూతనంగా నిర్మించబోయే స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి ఆమె భూమిపూజ నిర్వహించారు,అదేవిధంగా తంగేడుపల్లి గ్రామంలో సైతం స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు,ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.





## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అమలులో స్పష్టమైన పురోగతి సాధించాలి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సమర్థవంతంగా అమలు చేసి,స్పష్టమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు,బుధవారం కలెక్టరేట్ వీసీ హాల్ నుండి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు,బీఎల్ఓ సూపర్వైజర్లతో ప్రి?ఎస్.ఐ.ఆర్ పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రం వారీగా పురోగతిని పరిశీలించిన కలెక్టర్,పనితీరులో వెనుకబడి ఉన్న ఆయా ఏఈఆర్ఓ లను కారణాలు అడిగి తెలుసుకున్నారు,జిల్లాలో ఇప్పటివరకు 51.96 శాతం మాత్రమే ఓటర్ మ్యాపింగ్ పూర్తయిందని,ప్రత్యేకంగా అర్బన్ సెగ్మెంట్లో పురోగతి తక్కువగా ఉన్నందున డోర్ టు డోర్ సందర్శనల ద్వారా ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేసి పది రోజుల్లో కనీసం 85 శాతం పురోగతి సాధించాలని ఆదేశించారు,ఈ విషయంలో ఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు,తక్కువ పురోగతి ఉన్న బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో చర్చించి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలిపారు,ఏఈఆర్ఓలు వారం రోజుల పాటు ప్రతిరోజూ మూడు ప్రాంతాల్లో ఆకస్మిక క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, రోజువారీ సమీక్ష చేయాలని స్పష్టం చేశారు,పనితీరు సంతృప్తికరంగా లేని బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,ఓటర్ మ్యాపింగ్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కొత్తగా విలీనం అయిన ప్రాంతాలు, కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు,డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్కు సంబంధించిన పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు,ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి సందర్శన శిక్షణలో అత్యంత కీలకం...జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/క్షేత్రస్థాయి సందర్శన శిక్షణతో అధికారులు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకునేందుకు అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పథకాల అమలు, ప్రజల జీవన విధానం, అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం వంటి అంశాలను నిశితంగా పరిశీలించి ఆకళింపు చేసుకున్నప్పుడే భవిష్యత్తులో సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించగలమన్నారు,రెండు రోజుల శిక్షణలో భాగంగా జిల్లాలోని బడంపేట, సజ్జాపూర్, అనంతసాగర్, మల్లేపల్లి, గొంగళూరు, బస్వాపూర్, అరూర్, వెల్టూర్, అల్గోల్, మల్ చల్మా గ్రామాలను సందర్శించిన ఆరు శాఖలకు చెందిన 60 మంది గ్రూప్-వన్ ప అధికారులు తమ శిక్షణను పూర్తి చేసుకొని బుధవారం కలెక్టరేట్లో కలెక్టర్ను



మర్యాదపూర్వకంగా కలిశారు,గ్రామాల్లో నిర్వహిస్తున్న పలు శాఖల పనితీరు,పాఠశాలలు, పీహెచ్సీలు, అంగన్వాడీ కేంద్రాలు, అమలవుతున్న ప్రభుత్వ పథకాలు,ఎన్ఆర్ఈజీఎస్ పనులను పరిశీలించిన అధికారులు గ్రామ ప్రజలు,స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు,కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారితో సమావేశమైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామ మరియు జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమని, ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. పరిపాలనలో పారదర్శకత, సమర్థత, ముఖ్యమని వివరించారు,ఈ సందర్భంగా పలువురు గ్రూప్-వన్ అధికారులు మాట్లాడుతూ,గ్రామాల్లో ఇందిరా మహిళ కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతోందని,స్వయం సహాయక సంఘాల మహిళలు రుణాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నట్లు ప్రత్యక్షంగా గమనించామని తెలిపారు,గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయని,గ్రామాల అభివృద్ధి బేశుగ్గా ఉందని కితాబునిచ్చారు,ఈ పర్యటన తమకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జడ్పీ సీఈవో జానకి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18** :మంచిర్యాలజిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండలంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.చెన్నూర్ పట్టణంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు.స్థానిక ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని,ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమృత్ 2.0 పథకం కింద పట్టణంలో చేపట్టి కొనసాగుతున్న నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలిక హత్య కేసులో కీలక పరిణామం: నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య..

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

మదనపల్లి ఫిబ్రవరి18: మదనపల్లి పట్టణంలో సంచలనం సృష్టించిన చిన్నారి హత్యాచారం కేసులో నిందితుడు మృతి చెందినట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి బుధవారం మీడియా సమావేశంలో వెల్లడించారు.ముదివేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కనసానివారిపల్లె చెరువులో ఈరోజు నిందితుడు కులవర్ధన్ మృతదేహం లభ్యమైంది.

ఆత్మహత్యగా అనుమానం:

ప్రాథమిక విచారణ ప్రకారం, నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని భావిస్తున్నాము.కేసు దర్యాప్తు: నిందితుడు మరణించినప్పటికీ, ఈ కేసులోని ఆధారాలను సేకరించే ప్రక్రియ కొనసాగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.

అప్రమత్తత:

జిల్లాలో ఇటువంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామని, నివేదిక అనంతరం మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) యం. వెంకటాద్రి, మదనపల్లి డిఎస్పీ యస్. మహేంద్ర , పలువురు సీఐ లు, ఎస్ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com